మనం అనంతపురం



సోమవారం | 1 | జనవరి | 2018 | పేజీలు : 16

- జిల్లాలో ఘనంగా న్యూ ఇయర్ 2018 వేడుకలు
- విద్యుత్ కాంతులతో జిగేల్‌మన్న జిల్లా
- వాడవాలా యువత కేరింతలు, టాపాసుల మోత
- కళకలలాడిన దుకాణ సముదాయాలు
- మందుబాబులతో కిటకిటలాడిన మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు

నయా జోష్..



2017ను కాలగర్భంలో కలిపేస్తూ కొత్త సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతూ కేరింతలతో స్వీట్లు పంచుకుంటూ.. అరమోడ్పు కన్నులతో గ్లాసులు కలుపుకుంటూ, పరస్పరం హ్యాపీ న్యూ ఇయర్ చెప్పకుంటూ యువతీ యువకులు, ఆపై వయసువారు అర్ధరాత్రి పన్నెండు గంటలు కాగానే ఉల్లాసంలో, ఉత్సాహంలో తేలియాడారు. ఇళ్లల్లో, పబ్బుల్లో, క్లబ్బుల్లో, రోడ్లపైన, వీధుల్లోనూ నూతనోత్తేజంతో అంబరాన్ని తాకేలా ఉద్వేగభరితంగా చిందులేశారు. పాటలతో, డ్యాన్సులతో, మైమరచిపోయారు. పల్లెల్లో, పట్నాల్లో, నగరాల్లో, పాతకు పాతరగా, కొత్తకు జాతరగా సాక్షాత్కరించిన సన్నివేశమిది. మరోవంక.. ఇవేవీ పట్టనట్టు రోజువారీగా ఉండే రేపటి గురించిన చింతతో బడుగు జీవుల ఆవాసాలు పొద్దుగూకిన కొద్దిసేపటికే చలిపులి బారిన పడకుండా ముడుచుకుపోయి నిశ్శబ్దంగా నిద్రలోకి జారుకున్నాయి. రెండు విభిన్న దృశ్యాలను అర్ధరాత్రి ఆవిష్కరించే కొత్త సంవత్సరం 2018 ఈ సారైనా అందరినీ సంతోషపరిచి, ఆనందాన్ని పంచాలని ఆశిద్దాం..!





దుర్గంలో వర్గ కలహం

- పార్టీ మారే యోచనలో ద్వితీయ శ్రేణి నాయకులు
- ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో ఆనలుగురి ఊగిసలాట
- స్థానికేతరులపై విముఖత వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు
- నాయకత్వ లోటును పూడ్చేవారే కరువు
- ప్రతిపక్షహోదాను కోల్పోతున్న వైసీపీ

2 లో





లారీ ఢీ కొని వ్యక్తి మృతి



మృతి చెందిన వ్యక్తి

తాడిపత్రి, డిసెంబరు 31, మనం ప్రతినిధి : పట్టణంలోని అశోక్‌పిల్లర్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటరమణారెడ్డి (49) అనే వ్యక్తి మృతి చెందాడు. మృతిని వద్ద ఉన్న ఆధార్ కార్డు వివరాల ఆధారంగా రూరల్ పరిధిలోని గన్నెవారిపల్లి కాలనీ చెందిన వెంకటరమణారెడ్డి ద్విచక్రవాహనంపై వెళ్తూ అశోక్‌పిల్లర్ వద్ద ఆగి ఉండగా అనంతపురము వైపు నుంచి చుక్కలూరు వైపు వెళ్తున్న లారీ డీ కొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

బుక్కరాయసముద్రం, డిసెంబర్ 31 మనంన్యూస్ : రోడ్డు ప్రమాదంలో ఏపీఎస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అమ్మిశెట్టి దినేష్ (26) శనివారం అర్ధరాత్రి బుక్కరాయసముద్రంలోని నార్పల క్రాస్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బుక్కరాయసముద్రం గ్రామానికి చెందిన దినేష్ (బ్యాచ్ నెంబర్ 286) తెలంగాణా రాష్ట్రంలోని సిసిల్లా జిల్లాలో ఏపీఎస్‌టీ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ.. సెలవుపై గత రెండు రోజుల క్రితం సొంత గ్రామమైన బుక్కరాయసముద్రం వచ్చారు. శనివారం గ్రామ సమీపంలోని తోట వద్దకు తన తండ్రి బొజన్నను ద్విచక్ర వాహనంలో వెళ్లి తోట వద్ద వదిలి తిరిగి వస్తుండగా అనంతపురం నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో దినేష్‌కు తీవ్ర రక్తగాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వారు గమనించి పోలీసులకు, బంధువులకు సమాచారం తెలియజేశారు. అనంతరం తీవ్ర రక్తగాయాలతో పడి ఉన్న దినేష్‌ను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలివస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. బుక్కరాయసముద్రం ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన దినేష్‌ను చూసి కుటుంబ సభ్యులు దుఖఃసాగరంలో మునిగిపోయారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

చెన్నేకొత్తపల్లి(డిసెంబర్31)మనం న్యూస్: మండలంలోని అన్ని గ్రామంలో 2018నూతన సంవత్సర వేడుకలను ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, యువకులు ఘనంగా నూతనస ంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. 2017 సంవత్సరంలో జరిగిన వాటిని నెమరువేసుకుంటూ రాత్రి 12 గంటలకు పెద్ద ఎత్తున టపాసులు పేలుసూత, ఎంతో ఉత్సాహంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. నూతనస ంతవ్సరం ప్రారంభ సందర్బంగా చర్చీలు ముస్తాబు చేశారు. ఈ నూతన సంవత్సర ప్రారంభ సయంలో మద్యం సేవించి ద్విచక్రవాహనాలోల డ్రైవింగ్ చేసే వారిపట్ల ఎస్ఐ మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక నిఘావుంచారు.

బుక్కపట్నంలో..

బుక్కపట్నం ప్రజలకు 2018 ఆంగ్ల నూతన సంవత్సరాది శుభాకాంక్షలను ఎంపిపి రవి, సర్పంచ్ యశోదా తెలిపారు. ఈ సందర్బంగా 2018 నూతన సంవత్సర వేడుకలను మండలంలోని యువకులు, ప్రజలు ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకొని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలంలోని యువకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

నిమ్మల స్వగృహంలో జరగని నూతన సంవత్సర వేడుకలు

గోరంట్ల (డిసెంబర్31) మనంన్యూస్:

హిందూపురం పార్లమెంట్ సభ్యుడు నిమ్మల కిష్టప్ప, స్వగృహంలో నేడు సోమవారం జరుగనున్న నూతూ సంవత్సర వేడుకలు జరుగవని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ఆయన మాతృమూర్తి నిమ్మల ఆదిలక్ష్మమ్మ శుక్రవారం మృతిచెందదడంతో వేడుకలు ఈ ఏడాది నివాసంలో జరుగవని, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రావద్దని ఆయన కోరారు.

దుర్గంలో వర్గ కలహం

కళ్యాణదుర్గం,డిసెంబర్31,మనంన్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస పార్టీలో గ్రూపు రాజకీయాలు , మరోవైపు ఆదిపత్య పోరు తారాస్థాయికి చేరుకున్నట్లు సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నాయకుల్లో నెలకొన్న వర్గ విభేదాల కారణంగా పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా కనిపోస్తోంది. ఈ క్రమంలో నాలు గేళ్ళుగా ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోయి కార్యకర్తలకు భరోసా ఇచ్చే నాయకులే కరువయ్యారని పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా వైసీపీ నేతల్లో రోజురోజుకు ఆశలు సన్నగిల్లుతున్నాయి. దీంతో ఆత్మస్థైర్యాన్ని కోల్పోయిన ద్వితీయశ్రేణి నాయకులు పార్టీ మారే యోచనలో సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పేరుకు మాత్రమే స్థానిక నాయకులు రాష్ట్ర, జిల్లాస్థాయి పదవులు ఉన్నప్పటికీ నాయకులకు, కార్యకర్తలకు ఏ ఒక్కరూ కూడా భరోసా ఇచ్చి వారికి అండగా నిలబడ్డ దాఖలాలు లేవనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఆ పార్టీ రాష్ట్ర అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చినా ఈ ప్రాంతంలో స్థానిక నేతలు కీలకపాత్ర పోషించిన దాఖలాలు కనిపించలేదు. కార్యకర్తలు, నాయకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి భరోసాగా ఉన్నామంటూ అధికారపక్షానికి ఎదురొడ్డిన నేతలే కనిపించకపోవడంతో కార్యకర్తలు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. స్థానిక నేతలు పార్టీ పగ్గాలు తీసుకునేందుకు మొదట్లో ముందుకు రాకపోవడంతోనే స్థానికేతురాలైన ఉషాశ్రీచరణ్‌కు నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించారు. ఆమె గతనాలుగేళ్ళుగా స్థానికంగా లేకపోవడంతో కార్యకర్తలు, నాయకులు ఆమెనాయకత్వాన్ని లోలోనే వ్యతిరేకిస్తూ వచ్చారు. ఈ క్రమంలో పార్టీ బలహీనస్థితికి చేరుకుని చివరికి నామమాత్రపు కార్యక్రమాలకు మాత్రమే పరిమితమయ్యిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికలకు ఏడాది మాత్రమే ఉండటంతో అదిష్టానం కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పార్టీని ఏకతాటిపై నడిపించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నట్లు పార్టీవర్గాల్లో చర్చసాగుతోంది. టీడీపీకి కంచుకోటగా ఉన్న కళ్యాణదుర్గం నియోజకవ ర్గానికి ధీటైన అభ్యర్థిని ఎన్నుకోవడంలో ఆపార్టీ అధినేత పలువురు నేతలకు బాధ్యతలు అప్పచెప్పినట్లు సమాచారం. ఇప్పటికే నియోజకవర్గంలో సర్వే చేపడితే ఈ ప్రాంతంలో టీ డీపీకే ఎక్కువ మద్దతు ఉన్నట్లు సర్వే రిపోర్టు స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ కోణంలో మాజీ ఎంపీ అనంత వెంకటరామి రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బోయ తిప్పేస్వామి, ఎల్ఎం.మోహన్‌రెడ్డిల పేలను సైతం పరిగణనలోకి తీసుకుని మరోసారి సర్వే నిర్వహిస్తున్నట్లు సమాచారం. సమన్వయకర్త ఉషశ్రీచరణ్‌కు క్యాడర్ లేకపోవడం, అన్ని వర్గాల నాయకులను ఏకం చేయడంలో విఫలం కావడం అధికార పార్టీని ఎదుర్కోవడంలో ఆమె బలహీన పడినట్లు సర్వేలో వెల్లడయ్యిందని స్థానిక నాయకులు చర్చించుంటుకున్నారు. బోయ తిప్పేస్వామికి బీసీ కోటాలో అనంతపురం పార్లమెంట్ టికెట్ ఇచ్చే యోచన ఉంటే కళ్యాణదుర్గం నియోజకవర్గానికి మాజీ ఎంపీ అనంతవెంకటరామిరెడ్డికి ఎంఎల్ఏ టికెట్ ఇచ్చేందుకు ఆపార్టీ అదిష్టానం ఇటీవల అనంతపురం జిల్లాలో జరిగిన ప్రజాసంకల్పయాత్రలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇదివరకు పార్టీలో కొనసాగుతూ నియోజవర్గ సమన్వయకర్తగా పనిచేస్తున్న ఉషాశ్రీచరణ్‌కు వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వస్తే కార్పోరేట్ పదవిని ఇస్తామని భరోసా ఇచ్చినట్లు లోగుట్టు సమాచారం. అయితే పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు, ద్వితీయశ్రేణి నాయకులకు భరోసా ఇచ్చేనాయకులే కరువు అవడంతో పార్టీ మారే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఇదే తంతు ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు పూలబాట వేసినట్లేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇప్పటికీ వైఎస్ఆర్‌సీపీలో వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి. ఒకరిపై ఒకరు దూషించుకోవడం మినిహా పార్టీ బాధ్యతలు తీసుకుని నాయకులు, కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలమయ్యారనే విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. అధికారపార్టీ వ్యతిరేక విధానాలను ఎదుర్కోవడం దేవుడెరుగు ఒకవర్గంపై మరోవర్గం ఆదిపత్యాన్ని ప్రదర్శించుకునేందుకు ఎవరికివారు తీవ్రస్థాయిలో పైరవీలు సాగిస్తున్నట్లు కార్యకర్తలు విమర్శిస్తు న్నారు. మాజీ ఎంపీ అనంతకు, ఎల్ఎం మోహన్‌రెడ్డికి పార్టీ అదిష్టానంతో సత్సంబంధా లు ఉండటంతో టికెట్‌కోసం లోలోనే ప్రయత్నాలు కొనసాగిసున్నట్లు సమాచారం. అయితే తిప్పే స్వామి బీసీ వర్గానికి చెందిన వాడు కావడంతో భవిష్యత్తులో తనకు ఏదోఒక కీలకపదవి లభిస్తుందన్న ధీమతో ఉన్నట్లు పార్టీ శ్రేణుల్లో చర్చవినిపిస్తోంది. ఇటీవల ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున అభ్యర్థి బరిలో ఉంటానని ప్రకటించడం, అప్పటి నుండి నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రచారం చే పట్టడం, వైఎస్ఆర్‌సీపీకి ఎదురుదెబ్బ తగులుతోంది.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి



ఎస్పీ అశోక్‌కుమార్

అనంతపురం, డిసెంబర్ 31 మనం ప్రతినిధి జిల్లాలోని ప్రమాదాలు జరిగే వీలున్న రహదారులపై స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరికల బోర్డులు, చెట్లు పొదలు తొలగింపు, తదితర ఇంజనీరింగ్ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ అధికారులతో కలిసి కృషి చేయాలన్నారు. గతవారం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ పురోగతిపై ఆదివారం ఆయన సమీక్ష చేశారు. ఆ గణాంకాలను పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామసభల్లో ఫ్యాక్షన్, మట్కా తదితర అంశాలతోపాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. జిల్లాలో ఈ వారం చేపట్టే స్పెషల్ డ్రైవ్‌లో నిబంధనలు ఉల్లంఘించి వెళ్లే ద్విచక్ర వాహన చోదకులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు. తరచూ ద్విచక్ర వాహనాలు రోడ్డు ప్రమాదాలకు గురవుతుండటం.. ఎక్కువ మంది ద్విచక్ర వాహన చోదకులు చనిపోతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దీంతోపాటు రోడ్డు భద్రత కోసం రూపొందించిన పంచ సూత్రాలు పక్కాగా అమలు చేయాలన్నారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఐదు అంశాలపై పక్కాగా చర్యలు తీసుకునేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. జాతీయ, రాష్ట్రీ, గ్రామీణ రహదారులపై వెళ్లే ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.. కార్లు జీపులు నడిపే వారు సీటు బెల్టు వేసుకోవాలని.. వేగ నియంత్రణ.. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు.. మొబైల్ మాట్లాడుతూ.. డ్రైవ్ చేయకుండా జాగ్రత్తలు.. ఓవర్ లోడింగ్‌తో వెళ్లే ఆటోలపై కేసులు నమోదు చేసి పక్కాగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో పోలీసులు గత వారం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన వారిపై మొత్తం కేసులు 11,708 నమోదు చేశారు. ఇందులో ప్రధానంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 7150 కేసులు, మైనర్లపై 29 కేసులు.. మొబైల్ మాట్లాడుతూ వాహనం నడిపే 77 మందిపై వాహనాలు నడిపేటప్పుడు ఎల్ఎల్ఆర్‌లు కూడా లేని 718 కేసులు.. త్రిబుల్ రైడింగ్ వెళ్లే 447 మందిపై పోలీసులు పదే పదే చెబుతున్నా ఓవర్ లోడ్‌తో వెళ్లే 56 ఆటోలపై ఐపీసీ కేసులు, మోటారు వాహనాల చట్టం కింద 785 కేసులు నమోదు చేశారు. సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు, జీపులు తదితర వాహన చోదకులు 1968 కేసులు, రాంగ్ రూట్‌లో వెళ్లిన వాహన చోదకులు 166 మందిపై కేసులు, అతివేగంతో వెళ్లిన వాహనాలపై 173 కేసులు, డ్రంకన్ డ్రైవ్ కింద 189 కేసులు నమోదు చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినా.. రహదారులపై అడ్డంగా వాహనాలు నిలిపినా వెంటనే డయల్ 100కు కానీ, జిల్లా పోలీస్ వ్యాట్సాఫ్ నెంబర్ 9989819191 నెంబర్‌కు సమాచారం చేరవేయాలన్నారు.

- **ఆర్‌అండ్‌బి, పంచాయతీ అధికారులతో కలిసి రహదారులపై ఇంజనీరింగ్ చర్యలకు కృషి చేయండి**
- **ఈవారం స్పెషల్ డ్రైవ్‌లో నిబంధనలు ఉల్లంఘించే ద్విచక్ర వాహనదారులపై నిఘా పెట్టండి**
- **రోడ్డు భద్రత కోసం రూపొందించిన పంచ సూత్రాలు పక్కాగా అమలు చేయండి**
- **గతం వారం స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 11,708 కేసులు.. ఇందులో హెల్మెట్ లేని కేసులు 7150 – జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**

ఏపీటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

పెనుకొండ, డిసెంబర్ 31, మనం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని పెనుకొండ ఎమ్మెల్యే బి.కె.పార్థసారథి పీఆర్ అతిథిగృహంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పీఆర్‌పీ బకాయిలను తక్షణం చెల్లించేందుకు సీఎంతో చర్చించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పీఆర్‌పీ బకాయిల విషయమై సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా నూతన సంవత్సరంలో నవ్యాంధ్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోదకేశవయ్య, మండల పార్టీ కన్వీనర్ శ్రీరాములు, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కోడూరు శ్రీనివాసులు, పెనుకొండ మండల కార్యదర్శి రఘునాథరావు, రొద్దం మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, అధ్యక్షులు క్రిష్ణానాయక్, సోమందేపల్లి మండల ప్రధాన కార్యదర్శి రంగేష్‌కుమార్, టీచర్స్ కో-ఆపరేటివ్ డైరెక్టరు జివ్వాజి నాగరాజు, సీనియర్ నాయకులు సింగమనేని శ్రీనివాసులు, అక్కులప్ప, శివయ్య, క్రిష్టప్ప ఇర్ఫాన్, ముత్యాలప్ప, క్రిష్టప్ప, మధు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిపై అధికారుల సమావేశం


సిబ్బందితో మాట్లాడుతున్న అధికారులు

యల్లనూరు, డిసెంబర్ 31, మనం న్యూస్:

యల్లనూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం జన్మభూమి కార్యక్రమంపై అధికారులు సమావేశం నిర్వహించారు. జనవరి 2 నుంచి జరగనున్న 'జన్మభూమి - మాఊరు' కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించేందుకు కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఈ కార్యక్రమం విజయవంతమయ్యేందుకు కృషి చేస్తున్నారు. రెవెన్యూ, ఐకేపీ సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో గ్రామానికి ఓ కమిటీని ఏర్పాటు చేశారు. పదిరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి రోజు ఓ కార్యక్రమం నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయించిందని, దానిని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని ఎంపీడీఓ విష్ణుప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఈఓఆర్డీ శివాజిరెడ్డి, వీఆర్ఓలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు : యామినిబాల

- పింఛన్ కావాలంటే ఆన్‌లైన్ తప్పనిసరి

- హిజ్రాలకు పింఛన్ అందజేస్తాం

యల్లనూరు, డిసెంబర్ 31, మనం న్యూస్:

యల్లనూరు మండల ప్రజలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యామినిబాల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆమె ఫోన్ ద్వారా 'మనం' ప్రతినిధితో మాట్లాడుతూ ప్రజలందరూ కొత్త సంవత్సరంలో సంతోషంగా ఉండాలన్నారు. మండలంలోని వృద్ధులకు పింఛన్ మంజూరు కావాలంటే తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు చేస్తామన్నారు. గతేడాదిలో వికలాంగులకు పింఛన్ మంజూరు చేసే సమయంలో చాలా చోట్ల దొంగ సర్టిఫికెట్లతో పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వాటిని నిర్ధారించాలన్న ఉద్దేశంతోనే వికలాంగులకు పింఛన్ ప్రభుత్వం మంజూరు చేయలేక పోయిందన్నారు. ఈ ఏడాది అర్హులైనవారందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. అలాగే నియోజక వర్గంలో ఎవరైన హిజ్రాలు ఉంటే వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం హిజ్రాలకు నెలకు రూ.1500 పింఛన్ అందజేస్తుందని తెలిపారు.


ప్రభుత్వ విప్ యామినిబాల

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

రొద్దం, డిసెంబర్ 31, మనంన్యూస్

రొద్దం మండలం బొక్సంపల్లిలో ఓ వ్యక్తి క్రిమి సంహారక పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బొక్సంపల్లి గ్రామానికి చెందిన మారుతీ(31) అనే వ్యక్తి రోజు కూలీగా పని చేస్తూ జీవనం సాగించేవాడు. ఈ నేపథ్యంలో ఏడాది క్రితం పరిగి మండలంలో ఏ టెక్స్‌టైల్స్‌లో పని చేయడానికి తన కుటుంబాన్ని పరిగికి మకాం మార్చాడు. భార్య నాగమణి టెక్స్‌టైల్స్‌లో పని చేస్తుంటే మారుతీ కూలీ పనులు చేస్తుండేవాడు. అయితే ఆదివారం తన అక్కతో పాటు పరిగి నుంచి బొక్సంపల్లికి వచ్చి తన అన్న నరసింహులు ఇంటిలో క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ట్రాక్టర్‌లో పెనుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. మారుతీకి భార్యతోపాటు కుమారు సాయి, కుమార్తె హర్షిత ఉన్నారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు సాగించారు.

'జన్మభూమి'ని విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

లేపాక్షి, డిసెంబర్ 31, మనం న్యూస్

జనవరి 2వ తేదీ నుంచి నిర్వహించే 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి పిలుపునిచ్చారు. ఆదివారం లేపాక్షి మండలంలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీగా అధికారులు పని చేయాలని, మండలంలోని అన్ని సమస్యలు పరిష్కరించేలా అధికారులంతా కృషి చేయాలని చెప్పారు. జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు మండల వ్యాప్తంగా జరిగే కార్యక్రమాల్లో అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, సంక్రాంతి కానుకలను జన్మభూమి కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహశీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంఈఓ నాగరాజు నాయక్, స్పెషల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, ఎంపీపీ అనూక్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు వ్యాపారుల రిలేదీక్ష

కళ్యాణదుర్గం, డిసెంబర్31, మనంన్యూస్‌ః

రామన్న మృతిని నిరసిస్తూ మార్కెట్ వ్యాపారులు చేపట్టిన రిలేదీక్ష ఆదివారం రెండో రోజుకు చేరుకుంది. బాలాజీ, అరుణ్, నూరుల్లా, తిప్పేస్వామి, గౌస్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రామన్న మృతికి బాధ్యులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు రూ.10 లక్షలు పరిహారం అందజేయాలని, మార్కెట్‌ను తొలగించరాదన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

ఉత్తమ పంచాయతీలకు ప్రోత్సాహం

యల్లనూరు, డిసెంబర్ 31,మనం న్యూస్:

యల్లనూరు మండలంలోని వెన్నపూసపల్లి, శింగవరం గ్రామ పంచాయతీలకు ఉత్తమ పంచాయతీ అవార్డు వచ్చినట్లు ఎంపీడీఓ విష్ణుప్రసాద్ తెలిపారు. ఆదివారం ఈ చెక్కులను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కాశిఫ్, రాములకు ఎంపీడీఓ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు బాగా జరగడంతో ఉత్తమ పంచాయతీలుగా గుర్తించి ప్రభుత్వం ప్రోత్సాకాలను అందించిందన్నారు. వెన్నపూసపల్లి గ్రామ పంచాయతీకి రూ.లక్ష, శింగవరం గ్రామ పంచాయతీకి రూ.75 వేల ప్రోత్సాహాన్ని ప్రభుత్వం ప్రకటించిందన్నారు.

నియోజకవర్గ ప్రజలకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు

మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



రాయదుర్గం రూరల్, డిసెంబర్ 31, మనం న్యూస్: 2018 నూతన సంవత్సరం సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు, వైఎస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు, వైఎస్సార్ అభిమానులకు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ ఏడాది వ్యవసాయ, వ్యాపార, పేద మధ్యతరగతి వారందరూ సుఖసంతోషాలతో పాటు, ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. నూతన సంవత్సరంలో అందరిలోను కొత్త వెలుగులు నింపాలని కాపు రామచంద్రారెడ్డి ఆశించారు.

ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేస్తాం

అగ్రిగోల్డ్ బాధితులు

రాయదుర్గం టౌన్, డిసెంబర్ 31, మనం న్యూస్: బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఏమీ చేయలేదని, మాకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధ చేస్తామని వీలైతే లాఠీ దెబ్బలకు, తూటాలకు బలి అవ్వడానికి మేం సిద్ధమని రాష్ట్ర అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి అన్నారు. రాయదుర్గం పట్టణంలోని భంభం స్వామి ఆశ్రమంలో అగ్రిగోల్డ్ బాధితులతో ఆదివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ.. 1995 సంవత్సరంలో అగ్రిగోల్డ్ ఆవిర్భావించిందని కాని బాధితులకు, ఏజెంట్లకు ఆ సంస్థ కుచ్చుటోపి పెట్టిందన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సీఐడీ వారికి జప్తు విషయమై 2015 జనవరిలో అప్పగించిందన్నారు. అలాగే మార్చి 23న అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు తప్పుడు వాగ్దానాలు ఇస్తూ బాధితులకు అండగా ఉంటానని చెప్పి, ఇప్పుడు వరకు ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా అధికారంలో ఉంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. జీవో నెం. 80 ద్వారా చనిపోయిన కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తానని చెప్పి, ఇంత వరకు ఏ ఒక్కరికి ఇవ్వలేదన్నారు. 23 సంస్థలు ప్రజలను మోసం చేశాయని సుమారు 6 వేల కోట్ల ఇవ్వాల్సి ఉందని, అందులో 5 వేల కోట్లు అగ్రిగోల్డ్ బాధితులవేనన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నాగార్జున, అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వనాథ్ రెడ్డి

మహిళా సాధికారిత సాధనకు కృషి చేయాలి

రాయదుర్గం, డిసెంబర్ 31, మనం ప్రతినిధి: మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో సమానంగా ఎదిగేందుకు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం రాయదుర్గంలోని వెలుగు కార్యాలయంలో మహిళా మండలి విస్తృత స్థాయి సమావేశాన్ని కంబ్లె నగేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలా కాలంగా చేనేత కులాలు మహిళలు అణిచివేతకు గురవుతున్నట్లు వారు తెలిపారు. మహిళా సాధికారితకు బాల్యవివాహాలు, వితంతువులను సమాజానికి దూరంగా ఉంచడం అవరోధంగా ఉన్నాయన్నారు. చట్ట ప్రకారం మహిళలకు రావాల్సిన హక్కులు, సంక్షేమ ఫలాలు అందడం లేదన్నారు. చట్టాలు అనేకం ఉన్న అవి సక్రమంగా అమలు కావడం లేదన్నారు. మహిళాదినోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళా మండలి అభివృద్ధికి సభ్యత్వం బాగా చేర్పించి కార్యక్రమాల నిర్వాహణకు నిధులు సేకరించాలని సమాజప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు రాయదుర్గంలోని శ్రీ రాజరాజేశ్వరి మహిళా మండలి సభ్యులు, మహిళలు ప్రజలుపాల్గొన్నారు.

'జన్మభూమి మాఊరు'ను

విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రామారావు

అమరాపురం, డిసెంబర్ 31, మనం న్యూస్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గోవిందరాయ అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఈ నెల 2 నుంచి 11 వరకు జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రతి గ్రామ పంచాయితీలోని ఆయా గ్రామాలలో పండుగ వాతావరణం జరిపించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమంగా సంబంధిత ప్రజా ప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు వార్డ్ సభ్యులు మహిళ సంఘాల సభ్యులు తదితరులు ప్రభుత్వం అందించే కార్యక్రమం ముగ్గుల పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి: కాంగ్రెస్

పెనుకొండ, డిసెంబర్ 31 మనం ప్రతినిధి: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలని పెనుకొండ నియోజకవర్గం నాయకులు కె.టి.శ్రీధర్, చినవెంకట్రాముడు పేర్కొన్నారు. స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం అధికారం చేపట్టిన తర్వాత వృద్ధాప్య, వితంతు, వికలాంగుల ఫించన్లులు, రేషన్ కార్డులల్లో కోత విధించారని ఆరోపించారు. ప్రతి జన్మభూమిలోనూ వేలాది దరఖాస్తులు వస్తున్నప్పటికీ వాటిని పరిష్కరించడంలేదని అన్నారు. నియోజకర్గం పరిధిలో కాంగ్రెస్‌పార్టీ తరుపున ప్రతిగ్రామంలో సర్వేచేశామని, అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఫించన్లు అందడం లేదన్నారు. సర్వే నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపామన్నారు. జన్మభూమిలో నిష్పక్షపాతంగా అందరికీ సంక్షేమఫలాలు అందాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రకాంతమ్మ, కోనాపురం ఈశ్వరయ్య, నారాయణస్వామి, మహేశ్వర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజా సమస్యలపై

దృష్టి సారించాలి

కళ్యాణదుర్గం, డిసెంబర్ 31, మనం న్యూస్: పట్టణంలో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టిసారించాలని ఎంఎల్‌సీ ఉన్నం హనుమంతరాయచౌదరి సూచించారు. ఆదివారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటేశులు, సీఐ శివప్రసాద్, ఎస్ఐలు శంకర్‌రెడ్డి, నబీరసూల్, మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కీరామలక్ష్మి గోవిందప్పలతో కలిసి చర్చించారు. ఇటీవల పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు చొరవతీసుకోవాల్సి వుందన్నారు. ఆక్రమణల తొలగింపు, రోడ్ల విస్తరణ పనులు,మార్కెట్ తరలింపు, మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణం తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. మార్కెట్ రామన్న మృతి కారణంగా కూరగాయల వ్యాపారులు నిరసన చేపడుతూ మార్కెట్‌ను బంద్ చేయడంతో వినియోగదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందన్నారు. వీటన్నిటిపై అధికారులు ప్రత్యేక చొరవతీసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించారు. ఇందులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రజలు మరింత ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

ఆశల జన్మభూమి

- ఆర్భాటాలకే పరిమితమవుతున్న కార్యక్రమం
- అర్జీల పరిష్కారంలో కనిపించని చొరవ
- వేలాది మంది అర్జీదారులకు సమాధానం కరువు
- రేపటి నుండి జన్మభూమికి సిద్ధమవుతున్న అధికారులు

రాయదుర్గం, డిసెంబర్ 31, మనం ప్రతినిధి: జన్మభూమి కార్యక్రమం ఆర్భాటాలకే పరిమితమ వుతోంది. వేలాది దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉంటున్నాయి. ఇళ్ల కట్టుకునే వారికైనా.. కొత్త పింఛను కావాలనుకునే వారికైనా.. మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నా.. స్థలాలు కావాలన్నా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం జన్మభూమి ద్వారా అవకాశం కల్పించింది. కానీ ప్రతిసారి పెద్ద కార్యక్రమంలాగనే ముగిస్తున్నారు. కానీ అర్హులకు న్యాయం జరగడం లేదు. మంగళవారం నిర్వహించనున్న జన్మభూమిలోనైనా పెండింగ్ దరఖాస్తులకు పరిష్కారం జరుగుతుందో లేదో చూడాల్సిందే..

తీసుకోవడానికే పరిమితం:

ప్రజల సమస్యలను కాగితాల రూపంలో స్వీకరించి పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి – మా ఊరు కార్యక్రమం పేరుతో సమావేశాలు ఏర్పాటు చేస్తోంది. అయితే అర్జీలు తీసుకోవటానికే పరిమితం అవుతోంది. తర్వాత వాటిని చెత్త కుప్పలో పడేస్తున్నారంటూ అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు మూడు దఫాలుగా జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. కానీ ప్రతిసారి ఖర్చు తప్ప ప్రయోజనం కనిపించడంలేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ట్రస్టు ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి

సామిక్ చార్టబుల్ ట్రస్టు మేనేజింగ్ డెరైక్టర్ రామమోహన్‌రెడ్డి

తనకల్లు డిసెంబరు 31, మనం న్యూస్: మండల పరిదిలోని బిళ్ళురివాండ్లపల్లిలో సామిక్ చార్టబుల్ ట్రస్టు సేవ కార్యక్రమం ఆదివారం సామిక్‌చార్టబుల్ ట్రస్టు మేనేజింగ్ డెరైక్టర్ రామమోహన్‌రెడ్డి ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా కదిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కడపల మోహనరెడ్డి అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు కడపల మోహనరెడ్డి మాట్లాడుతు బిళ్ళురి రామమోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న సామిక్‌చార్టబుల్ ట్రస్టు సేవకార్యక్రమం దిగ్విజయంగా కొనసాగాలని,అతను చేస్తున్న సామిక్ చార్టబుల్ ట్రస్టు ద్వారా సేవలు ప్రజలు సక్రమంగా సద్వినియోగం పరుచుకోవాలని అన్నారు,అంతే కాకుండా రామమోహన్‌రెడ్డి చేస్తున్న సామిక్‌చార్టబుల్ ట్రస్టు సేవ అనేది చాలా ఓర్పు,పటుదల,సహానం ఉండాలని ఓడుదుడుకులకు ఆసహానం చేందకుండా దృడసంకల్పంతో ప్రజలకు ఈ ట్రస్టుద్వారా సేవలందించాలని ఆయన కోరారు.అనంతరం సామిక్‌చార్టబుల్ ట్రస్టు మేనేజింగ్ డెరైక్టర్ రామమోహన్‌రెడ్డి మాట్లాడుతు మేము స్థాపించిన సామిక్‌చార్టబుల్ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు మా వంతు సేవ చేయాలని దృడ సంకల్పంతో ఈ సామిక్ చార్టబుల్ ట్రస్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



సభలో మాట్లాడుతున్న సామిక్‌చార్టబుల్ ట్రస్టు మేనేజింగ్ డెరైక్టర్ రామమోహన్‌రెడ్డి

పేదప్రజలకు మాత్రమే కాకుండా ,వద్ధులకు,వికాలంగులకు, నిరుపేదవితంతువులకు ఏవిధమైన సహాయ సహాకారాలు అందించడంలో మా సామిక్ చార్టబుల్ ట్రస్టు ముందు ఉంటుందని సభాముఖంగా తెలిపా రు. గ్రామాలలో ఏర్పాడిన మంచినీటి సమస్యల ను, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సహకాలు అందించడం, మండల వ్యాప్తంగా చెట్లునాటే కార్యక్రమాలు, పేద కుటుంబాల విద్యార్థులకు తోడుగా ఉంటామన్నారు. గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళుతామన్నారు. అంతేకాకుండా ఏ గ్రామంలోనైన మంచినీటి సౌకర్యము లేకుంటే ఫ్లోరైడ్ఎక్కువగా వున్న గ్రామాలను గుర్తించి మంచినీటిని అందింస్తామన్నారు. మండలంలో డిగ్రీకళాశాలకు కృషి చేస్తామనారు. రైతులకు ఋణమాఫికాని వారికి ఋణమాఫీఅందేల కృషిచేస్తానన్నారు.
ఈ కార్యక్రమానికి నల్లమాడ జడ్ పి టి సి జక్కల ఆదిశేషేసు, కొక్కంటి శ్రీని వాసులు నాయుడు, సర్పంచులు బెకుబాస్కర రెడ్డి,దాతిక రవి,నాగప్ప, పిచ్చిలి కిష్టప్ప,యంపి టిసిలు రెడ్డెప్పరెడ్డి,బాలప్ప, సామిక్‌చార్టబుల్ ట్రస్టు సభ్యులు నర్శిరెడ్డి, గోపాల్‌రెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి, బాబ్‌జాన్, రాము, మరియు జనార్ధనరెడ్డి,శ్రీనివాసులు,నీలకంఠరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

రేపటి నుంచి 'జన్మభూమి-మాఊరు'

కళ్యాణదుర్గం, డిసెంబర్ 31, మనం న్యూస్: కళ్యాణదుర్గం మండల పరిధిలో మంగళవారం నుంచి జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరుగుతున్నట్లు తహశీల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీఓ షాహిన్‌షా తెలిపారు. ఆదివారం ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 2వ తేదీన గోళ్ళ , బోరంపల్లి, 3న మానిరేవు, కొండాపురం, 4న ముద్దినాయపల్లి, తిమ్మసముద్రం, 5న దురదకుంట, పాలవాయి, 8న తూర్పుకోడిపల్లి, భట్టువానిపల్లి, చాపిరి, హులికల్లు, 9న గరుడాపురం, కొత్తూరు, 10న బోయలపల్లి,నారాయణపురం గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ, ఎంపీపీ,ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

మున్సిపాలిటీ పరిధిలో:

ఈనెల 2వ తేదీన 12,13,14 వార్డుల్లో, 3న 7,8,9వార్డులో 4ప 10,11,వార్డుల్లో 5న 17.18.19, వార్డుల్లో 6న 15,16, వార్డుల్లో 7న 20,22 వార్డుల్లో, 8న 21,22 వార్డుల్లో, 9న 3,6వార్డుల్లో 10న 4,5వార్డుల్లో, 11న 1,2 వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ వెంకటేశులు తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకోవాలని తెలియచేశారు.

ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టవద్దు

యాడికి, డిసెంబరు 31, మనం న్యూస్ : మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టరాదని ఎస్ఐ కత్తి శ్రీనివాసులు హెచ్చరించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దమ్మ అమ్మవారిజాతర సందర్భంగా మండల కేంద్రంలో నాయకుల ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయరాదని అలా కాకుండా ఎవరైనా ఫ్లెక్సీలు కడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

డాక్టర్ పతికి

ప్రథమ బహుమతి

23న భీమవరంలో ప్రదానం



సత్కరిస్తున్న నల్లాని రాజేశ్వరి

అనంతపురం, డిసెంబర్ 31 మనం న్యూస్: అనంతపురం జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత, అనువాదకులు, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ పతికి రమేష్‌నారాయణ వ్యాసరచనకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. ఈ మేరకు భీమవరం చెందిన ఉమర్ అలీషా సాహితీ పీఠం రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ తెలిపారు. ప్రసిద్ధ మహాకవి, ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా రచించిన ఉమర్ ఖయ్యామ్ మహాకావ్యంపై తులనాత్మక వ్యాసరచన పోటీలను నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 100 మంది రచయితలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ బహుమతిని అనంతపురం జిల్లాకు చెందిన రమేష్‌నారాయణ వ్యాసం దక్కించుకోవడం గర్వకారణం. జనవరి 23న భీమవరంలో నిర్వహించే ఆధ్యాత్మిక, సాహితీ సదస్సులో ఉమర్ అలీషా పీఠం ప్రస్తుత పీఠాధిపతి, ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ ఉమర్ అలీషా అవార్డు ప్రదానం చేసి రమేష్‌నారాయణను సత్కరిస్తారు. జిల్లాలోని ప్రఖ్యాత పెనుకొండ బాబయ్య దర్గా, కడపలో ప్రసిద్ధ అమీన్‌పీర్ దర్గా, సూఫీ తత్త్వంపై పలు రచనలు, వ్యాసాలు, ఉపన్యాసాలు సైతం రమేష్‌నారాయణ అందించారు. రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతికి ఆయన ఎంపిక కావడం పట్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, కార్యదర్శులు అక్షరమాలి కొత్తపల్లి సురేష్, జెన్నే ఆనంద్, ఉపాధ్యక్షులు జాగర్లపూడి శ్యాంసుందర్ శాస్త్రి, జాబిలి జయచంద్ర, ప్రచార కార్యదర్శులు మధురశ్రీ, కుంచె చింతా లక్ష్మీనారాయణ, సభ్యులు డాక్టర్ ఏపి నాగేంద్ర తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

అక్రమంగా గుట్కా తరలిస్తున్న 7మంది అరెస్టు

రాప్తాడు, డిసెంబర్ 31 మనం న్యూస్: రాష్ట్రంలో నిషేదంలో ఉన్న గుట్కాను బెంగళూరు నుంచి అనంతపురం, కర్నూలుకు తరలిస్తున్న 7 మంది వ్యక్తులను రాప్తాడు ఎస్ఐ ధరణిబాబు ఆధ్వర్యంలో శనివారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారు ధర్మవరం చెందిన శ్రీనివాసులు, రాగులపాడు ఉమాపతి, అంకె మురళి, మావటూరు అరవిందగుప్త, గంగాధర్, కర్నూలుకు చెందిన కె.వెంకటేశ్వర్లు, మంగళి నాగప్రసాద్ ఉన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరావు, ఇటుకలపల్లి పోలీసుస్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. గదంశెట్టి శ్రీనివాసులు బెంగళూరులో గుట్కా సరఫరా చేసే గౌడ అనే వ్యక్తితో పరిచయం ఏర్పరుచుకుని కర్నూలుకు చెందిన వెంకటేశ్వర్లు, ప్రసాద్‌లకు గుట్కా రవాణా చేసేవారన్నారు. ఇతనికి ధర్మవరం చెందిన అంకె మురళి, ఉమాపతి అనే వ్యక్తులు వాహనాలు సమకూరుస్తూ.. డ్రైవర్లుగా వెళ్లేవారన్నారు. వీరికి తోడు అరవింద్‌గుప్తా, గంగాధర్ అనే వ్యక్తులు గుట్కా లోడుతో వెళ్తున్న వాహనం ముందు ఎస్కార్ట్‌గా మరొక వాహనంలో వెళ్లేవారని తెలిపారు. క్రమంలో 44వ జాతీయ రహదారి టోల్‌ప్లాజా సమీపంలో గొల్లపల్లి గ్రామం వద్ద కర్నూలుకు చెందిన వ్యక్తుల వాహనంలో 44 గుట్కా సంచులను లోడు



నిందితులను చూపుతున్న డీఎస్పీ

చేసే సమయంలో రాప్తాడు ఎస్ఐ ధరణిబాబు తన సిబ్బందితో వారిని చాకచక్యంగా పట్టుకున్నారని చెప్పారు. 44 గుట్కా సంచుల విలువ రూ.7.60 లక్షలు చేస్తుందన్నారు. బహిరంగ మార్కెట్‌లో దీని విలువ రెట్టింపుగా ఉంటుందని తెలిపారు. అదే సమయంలో వారి వద్ద ఉన్న నగదు రూ.4.50 లక్షలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఇంకా వీటి వెనుక ఉందా ? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్ఐ ధరణిబాబు, ఎస్ఐ అబ్దుల్ కరీమ్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఏపీ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్

జిల్లా కార్యవర్గం ఎంపిక

అనంతపురం టౌన్, డిసెంబర్ 31 మనం న్యూస్: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన జిల్లా కార్యవర్గం ఏర్పాటైంది. ఈ మేరకు ఆదివారం స్థానిక పెన్షనర్ల భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షులుగా ప్రేమ్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మారుతీప్రసాద్, ఆర్థిక కార్యదర్శిగా రాంప్రసాద్ యాదవ్, సంయుక్త అధ్యక్షులుగా ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్స్‌గా రామాంజనేయులు యాదవ్, రామన్న, గౌరవ సలహాదారులుగా మధుసూధన్ శర్మ, గౌరవాధ్యక్షులుగా చంద్రశేఖర్‌రెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శిగా ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా కళ్యాణచక్రవర్తి, పుల్లన్న, రాజశేఖర్, నాగరాజు, రాజారమేష్ నాయక్, రామాంజులు, కార్యదర్శులుగా గోపాలప్ప, విజయ్‌కుమార్,



రవికుమార్, హరిహరనాథ్, అజయ్, ఆంజనేయులును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాత విధానాన్ని అమలు చేయాలని కోరారు.

దినఫలం (జనవరి 1)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

మద్యం అమ్మకాల అనుమతిపై నిరసన

అనంతపురం టౌన్, డిసెంబర్ 31 మనం న్యూస్: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం అమ్మకాలను అర్ధరాత్రి 12 గంటల వరకు జరుపుకోవచ్చని ప్రభుత్వం వెసులుబాటు కల్పించడంపై ఏపీ మహిళా సమాఖ్య, ఏఐవైఎఫ్ నేతలు నిరసన తెలియజేశారు. నగరంలోని స్థానిక ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం, గుల్జార్ పేటలోని ఎక్సైజ్ పోలీసుస్టేషన్ ఎదుట శనివారం వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన, ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి సంతోష్‌లు మాట్లాడుతూ.. గత నాలుగైదు రోజులుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డిసెంబర్ 30, 31వ తేదీల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని ఆందోళనలు, అధికారులకు వినతి పత్రాలను ఇచ్చినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. పైగా రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 31, జనవరి 1వ తేదీల్లో అర్ధరాత్రి 12, 1 గంట దాకా మద్యం దుకాణాలు, బార్లు తెరుచుకోనేందుకు వెసులు కల్పించడం దారుణమన్నారు. కేవలం ప్రభుత్వ ఆదాయం కోసమే వెసులుబాటు కల్పించిందని ఆరోపించారు. ప్రతి ఏడాది నూతన సంవత్సరం వేడుకల్లో ఎన్నో అపశృ తులు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఎంతో మంది యువత మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. శాంతిభద్రతలు అదుపు తప్పే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, నగర కార్యదర్శి జయలక్ష్మి, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు జమీర్, నగర నాయకులు కేశవగౌడ్, సంతోష్, సందీప్, దాదు, జయ, రాజేష్, సైఫ్, మహిళా నాయకురాళ్లు పార్వతమ్మ, కుళ్లాయమ్మ, కమ్మక్క, బేగం తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న మహిళా, ఏఐవైఎఫ్ నాయకులు

కంట తడిపెట్టిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్



కంటితడి పెడుతున్న సూపర్‌వైజర్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి

మండల అధికారులు సహకరించలేదని ఆరోపణ

యాడికి, డిసెంబరు 31, మనం న్యూస్ : వ్యక్తిగత మరుగుదొడ్ల విషయంలో ఉన్నతాధికారులు త్వరగా పూర్తి కావాలని అధికారులు చెబుతుంటే మండల స్థాయి అధికారులు సహకరించలేదని చందన పంచాయతీకి నిర్మించిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పార్వతమ్మ ప్రత్యేక అధికారి పవన్‌కుమార్ వద్ద వాపోయింది. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై సమావేశం నిర్వహించారు. ఇందుకు తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ యోగానందరెడ్డిలు హాజరు అయ్యారు. ప్రత్యేక అధికారి పవన్‌కుమార్ మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు వ్యక్తిగత మరుగుదొడ్లను తత్వరిగతిన పూర్తి చేయాలని ఆయన సమావేశం తెలియజేశారు. దీంతో పార్వతమ్మ నాకు అధిక సహకరించలేదని కంటితడి పెట్టారు. దీంతో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అధికారులు సహకరించకపోతే పీడీకి ఫిర్యాదు చేస్తామని ప్రత్యేక అధికారి హెచ్చరించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల విషయం నీరు గార్చవద్దని పూర్తి చేయాలన్నారు. డ్వాక్రా గూపు మహిళలు పాల్గొన్నారు.

2 నుంచి 11 వరకు

జన్మభూమి కార్యక్రమం

తనకల్లు, డిసెంబరు 31 మనం న్యూస్: మండలంలో ఈనెల 2వ తేది నుండి 11వ తేది వరకు ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రమేష్‌బాబు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి మండలంలోని రెండు టీములుగా ఏర్పడి ఒకటీమ్ ఎంపిడిఓ అధ్యక్షతన, రెండోవ టీమ్ తాహశీల్దార్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. 2న కొక్కంటి, దిగువచెక్కవారిపల్లి, 3న టి. సదుం, బాలసముద్రం, 4న కోటపల్లి, మల్‌రెడ్డిపల్లి, 5న తవళం, జిఎన్‌తాండా, 6న ముండ్లవారిపల్లి, డిటిపల్లి, 7న బొంతలపల్లి, చీకటిమానిపల్లి, 8న సిఆర్‌పల్లి, ఈతోడు, 9న కొర్తికోట, 10న రాచినేపల్లి, 11న తనకల్లు గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్‌పిటీసి సభ్యులు, జన్మభూమి కమిటి సభ్యులు, హాజరుకావాలని కోరారు. మండల, గ్రామస్థాయి అధికారులు ప్రగతినివేధికలతో హాజరు కావాలన్నారు.

దస్తగిరి కట్టపై ప్రత్యేక పూజలు

యాడికి, డిసెంబరు 31, మనం న్యూస్: మండల కేంద్రంలోని కుంటకట్ట వీధిలో ఉన్న దస్తగిరి స్వామి కట్ట వద్ద ముస్లిం సోదరులు దస్తగిరి స్వామికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు హాజి, అల్లాబకాష్, రియాజ్, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం తగదు

వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన కలెక్టర్




వీసీలో పాల్గొన్న ఉరవకొండ అధికారులు



వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ వీరపాండియన్

అనంతపురం, డిసెంబర్ 31 మనం ప్రతినిధి : మరుగుదొడ్ల నిర్మాణంలో బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించి, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వీరపాండియన్ అధికారులను హెచ్చరించారు. ఆదివారం ఉరవకొండ నియోజకవర్గం అధికారులతో కలెక్టర్ మరుగుదొడ్ల నిర్మాణంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉరవకొండ నియోజకవర్గం అధికారులు సగం పైగా గైర్హాజరు కావడంతో ఆదివారం ఉరవకొండ నియోజకవర్గ అధికారులతో మాత్రమే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఉరవకొండ నియోజకవర్గం మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకబడి ఉండటంతో పాటు అధికారుల మధ్య సమన్వయం లేకుండా పని చేస్తున్నారన్న సమాచారంతో కలెక్టర్ నియోజకవర్గ అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. కిందిస్థాయి సిబ్బంది సహకరించడం లేదని కలెక్టర్‌కు సమాచారం రావడంతో వీసీని ప్రత్యేకంగా నిర్వహించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఏ శాఖ అయిన చెప్పిన పనిని సకాలంలో చేయలేకపోతే సీరియస్ యాక్షన్ తీసుకుంటానన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో వంద శాతం మరుగుదొడ్లు గ్రౌండ్ కావాలన్నారు. ఉరవకొండ నియోజకవర్గానికి అనంతపురం ఆర్డీవోను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించానన్నారు. మరుగుదొడ్లు కట్టకపోతే ప్రజల తరఫున ధర్నా చేస్తానన్న ముఖ్యమంత్రి మాటలను కలెక్టర్ గుర్తు చేశారు. సీఎం స్థాయిలో చెప్పిన తర్వాత కూడా అధికారులు వీసీకి రాకపోవడం శోచనీయమ న్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిబద్ధతతో పని చేయాలని ఆదేశించారు. కొత్త ఏడాదిలో ఉరవకొండ నియోజకవర్గాన్ని ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో శోభాస్వరూప రాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హీరేరామ్ నాయక్, ఆర్డీవో మలోలా తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా గార్మీ వేడుకలు



ప్రార్థనల్లో పాల్గొన్న ఎస్పీ



అన్నదానం చేస్తున్న ఎస్పీ

అనంతపురం, డిసెంబర్ 31 మనం ప్రతినిధి: ముస్లిం సోదరుల పవిత్ర పర్వదినం గార్మీ వేడుకలను ఆదివారం అనంతపురం పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోని దర్గాలో జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పోలీసు ముస్లిం సోదరులతో కలిసి ఎస్పీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

అనంతరం గ్యార్మీ వేడుకల్లో భాగంగా ఎస్పీ చేతుల మీదుగా పోలీసు ముస్లిం సోదరులకు సుమారు 3 వేల మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మాల్యాద్రి, ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి, ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాసులు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మల్లికార్జున, అనంతపురం డీఎస్పీ వెంకటరావు, ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సాకే త్రిలోక్‌నాథ్, సీఐలు రాఘవన్, శంకర్‌నాయక్, అరోహణరావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి సూర్యకుమార్, కార్యదర్శి రాజశేఖర్, ఈసీ సభ్యులు మసూద్‌వలి, గాండ్ల హరినాథ్, ఆర్ఐ వెంకటేశ్వరరావు, పలువురు ఎస్ఐలు, ముస్లిం పెద్దలు, పోలీసు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

మంచి విద్యనందించాలన్నదే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న ఏలూరి యంగన్న

అనంతపురం, డిసెంబర్ 31 మనంన్యూస్ : కరవు జిల్లాలో డబ్బులు చెల్లించి విద్యనభ్యసించలేక అనేక మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని, అలాంటి వారి కోసమే మాస్టర్స్ కళాశాల ఏర్పాటు చేసి తక్కువ నాణ్యమైన విద్యను కళాశాల యాజమాన్యం అందించడం అభినందనీయమని ప్రముఖ తెలుగు కవి ఏలూరి యంగన్న పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని వాల్మీకి కళ్యాణమంటపంలో మాస్టర్స్ జూనియర్ కళాశాలల ఐదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీఎస్పీ వెంకటరావు, విశిష్ట అతిథులుగా కవి ఏలూరి యంగన్నతోపాటు విశ్రాంత ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కిష్టప్ప, విశ్రాంత ఇంగ్లీష్ లెక్చరర్ జయదేవ్‌లు హాజరయ్యారు. వార్షికోత్సవంలో పలువురు వక్తలు మాట్లాడుతూ.. 2013–14 విద్యాసంవత్సరంలో 25 ఏళ్ల అనుభవజ్ఞులైన 5 మంది లెక్చరర్లచే మాస్టర్స్ జూనియర్ కళాశాలను స్థాపించడం జరిగిందన్నారు. తక్కువ ఫీజులతో ఇంటర్, జేఈఈ మెయిన్స్, ఐఐటీ, ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నారన్నారు. నేడు ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అనంతరం వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు అవార్డుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కేవీ శివారెడ్డి, ఆర్.రవీంద్రారెడ్డి, శశికుమార్, ఎస్వీకే రవీంద్రకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువకులతో కిక్కిరిసిన బేకరీలు



కేకుల కోసం బారులు తీరిన యువకులు

కదిరి డిసెంబర్ 31 (మనం ప్రతినిధి) : పట్టణంలోని నూతన సంవత్సరం సంబరాలు చేసుకోవడానికి యువతీ యువకులు ఉత్సాహంగా కేకులు కొనుగోలు కోసం బారులు తీసారు. కేకులు కట్‌చేసి పట్టణంలో సంబరాలు చేసుకోవడానికి యువకులు పోటాపోటీగా కేకులు కొనుగోలు చేస్తున్నారు.

కదిరి ఆలయ సమాచారం

కదిరి డిసెంబరు 31 (మనం ప్రతినిధి) : శ్రీ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధనుర్మాస ఆలయ దర్శనం. ధనుర్మాసం సందర్భంగా స్వామివారు ఉదయం 4-00 గంటలకు ఆలయ శుద్ధి నివేదన అనంతరం ధనుర్మాస అభిషేకములు 4-30 గంటల నుండి 7-00 గంటల వరకు ఉండును. తదుపరి అర్జిత సేవలు 9-00 గంటల నుండి 10-00 గంటల వరకు నిర్వాహించెదరు. తిరిగి స్వామివారి సర్వదర్శనం ఉదయం గంటల 10-30 నిమిషముల నుండి 1-30 వరకు ఉండును. తిరిగి సాయంకాలం 4-30 గంటల నుండి 8-00 గంటల వరకు ఉండును. అభిషేకము టికెట్లు 55, స్వర్ణకవచ సేవ టికెట్లు 13, ఆదివారం నిత్యఅన్నదానంలో 458 మంది భోజనము చేశారు. 31-12-2017 తేదిన నిత్యాన్నాదానంకు రూ. 36,000/-లు విరాళాలు వచ్చినట్లు, ఆలయంలో బస చేసేందుకు 40 గదులు రిజర్వు చేసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

నూర్‌బాషా బీసీ ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా యూత్ ప్రెసిడెంట్ దాదాఖలందర్



దాదాఖలందర్

అనంతపురం టౌన్, డిసెంబర్ 31 మనంన్యూస్ : నూర్‌బాషా బీసీ ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా దాదాఖలందర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా దాదాఖలందర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి సంఘం జిల్లా యూత్ అధ్యక్షులుగా ఎంపిక చేయడం పట్ల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ జెడ్పీ చైర్మన్ చమన్‌సాబ్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. దూదేకులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. వారి సమస్యల పరిష్కార ధ్యేయంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.

డిప్యూటీ తహసీల్దారుకు ఘన సన్మానం



డిప్యూటీ తహసీల్దారుకు సన్మానం చేస్తున్న ఆర్డీవో

నల్లమాడ, డిసెంబర్ 31 (మనం న్యూస్): స్థానిక తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్న జయరామిరెడ్డికి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆదివారం గత 34 సంవత్సరముల నుండి వివిధ శాఖలలో పనిచేస్తూ డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్న జయరామిరెడ్డి పదవీవిరమణ కావడంతో ఆయనకు ఎం.పి.డి.ఓ, తహశీల్దారు, వివిధ శాఖ అధికారులు, పలువురు రాజకీయనాయకులు పూల మాలలు, దుశ్శాలవలతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనుగొండ, కదిరి ఆర్.డి.ఓ.లు రామమూర్తి, రామమోహన్, పలు మండలాల నుంచి తహశీల్దారులు, రెవెన్యూ సిబ్బందులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్న జయరామిరెడ్డి ఆయన సేవలు ప్రజలకు కొనిఅడారు. పదవీవిరమణ పొందిన అనంతరం అతడు అతని కుటుంబం నూరేళ్లు పాటుగా దీవించి ఆరోగ్యం బాగా కాపాడుకోవాలని తెలియజేసారు. అధిక సంఖ్యలో అధికారులు రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పూలమాలలు సత్కరించి ఘనంగా ఆయన సేవలు కొని అడుతూ సన్మానం చేసారు. అనంతరం పదవీవిరమణ పొందిన జయరామిరెడ్డి మాట్లాడుతూ తలుపుల, నల్లమాడ, అనంతపురం తదితర మండలాలో వివిధ శాఖల నుంచి అంచలుఅంచలుగా ఎదిగి ప్రజలకు, అధికారులకు ఎటువంటి లోపం లేకుండా కార్యాలయాల చుట్టు తిప్పకుండా వారు సేవలు అంధించారని తెలయజేసారు. ఇంత జనం నా సన్మానానికి వచ్చినందుకు మా రెవెన్యూ సిబ్బంది, మా కుటుంబం తరుపున పేరుపేరున ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు అమీర్‌బాష, ఎం.పి.డి.ఓ. రాబర్ట్ విల్సన్, ఎం.ఇ.ఓ. వర నారాయణ, ఎం.పి.పి. బ్రహ్మానందరెడ్డి, ఎం.పి.టి.సి. మైలే శివశంకర్, మాజీ డి.సి.ఎం.యస్. కేశవరెడ్డి, ఆర్.ఐ.లు నాగరాజు, శ్రీధర్ మరియు ఓ.డి.సి., అమడగూరు, కొత్తచెరువు, పుట్టపర్తి తదితర తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగం ఒక వరం: ఎస్పీ



రిటైర్డు ఉద్యోగి భక్తర్‌కు సన్మానం చేస్తున్న ఎస్పీ

అనంతపురం, డిసెంబర్ 31 మనం ప్రతినిధి: సమాజం కోసం నిత్యం శ్రమించే పోలీసు ఉద్యోగం ఒక వరం లాంటిదని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగాన్ని అదృష్టంగా భావించాలన్నారు. జిల్లా ఏఆర్ పోలీసు హెడ్ కానిస్టేబుల్ షేక్ భక్తర్ పదవీ విరమణ చేశారు. ఆదివారం ఎస్పీ తన క్యాంపు కార్యాలయంలో షేక్ భక్తర్ దంపతులకు సన్మానం చేశారు. పూల మాలలు వేసి శాలువాతో సత్కరించారు. పోలీసు శాఖకు అందించిన సేవలను గుర్తించి ప్రశంసా పత్రం, బహుమానాన్ని అందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం చాలా కీలకమైందన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై వారి సాధక బాధకాల్లో పాలుపంచుకునే అవకాశమున్న ఉద్యోగమిదేనన్నారు. ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు, ఒత్తిళ్లు ఎదుర్కోవడం సర్వసాధారణమన్నారు. అయితే ఒత్తిళ్లకు గురై రోగాల బారిన పడకుండా ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సులపై దృష్టిసారించి ఆరోగ్యవంతులుగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆరోగ్యవంతులుగా పదవీ విరమణ పొందితే శేష జీవితం సంతోషంగా గడుస్తుందన్నారు. పదవీ విరమణ పొందే సమయానికి అందాల్సిన ప్రయోజనాలను దాదాపు అందేలా కృషి చేయాలని జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, ఆర్ఐ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సాకే త్రిలోక్‌నాథ్, కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయ సూపరింటెండెంట్ మాధవి, పదవీ విరమణ చేసిన షేక్ భక్తర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కెవ్వ్ కేక్..కా!

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పెరిగిన కేకుల అమ్మకాలు



రాయదుర్గం, డిసెంబర్ 31, మనం ప్రతినిధి: కొత్త సంవత్సరం వస్తోందంటే యువతది, వ్యాపారులదే హవా..? ఏటికేడూ కొత్త కొత్త సరుకుతో, డిస్కౌంట్‌లతో వినియోగదారులను ఆకట్టుకొనేలా వ్యాపారులు ఏర్పాట్లు చేస్తుంటారు. ఆ విధంగానే కొత్త సంవత్సర వేడుకలకు బేకరీలు, స్వీట్స్ దుకాణాలను వినియోగదారులు ఆకట్టుకొనేలా వివిధ రూపాల్లో కేక్‌లు, స్వీట్లుతో అలంకరించారు. రాయదుర్గం నియోజకవర్గంలోని దుకాణాల్లో సుమారు 5 వేల కేజీలకు పైగా కేక్‌లు సిద్ధం చేశారు. కేజీ కేక్ ధర 180 నుంచి 300 వరకు ఉంది.

పెరిగిన ఖర్చులు:

కేక్‌ల తయారీలో వాడే డాల్డా, కోడిగుడ్డుతో పాటు మైదా, పంచదార తదితర సామాగ్రుల ధరలు బాగా పెరిగాయి. అయినప్పటికీ ధరలను పెంచకుండా విక్రయాలను పెంచుకొనడం పైనే వ్యాపారులు దృష్టి సారించారు. పోటీతత్వంతో పాటు విక్రయించుకుని సరుకు ముందుగానే విక్రయించుకుని సొమ్ము చేసుకోవాలనే తపనతో ఎవరికి వారే ధరలు నిర్ణయించుకుంటున్నారు.

గ్రీటింగ్ కార్డులు వెలవెల:

కాలపురుషుని పదఘట్టణలో నలిగిన వాటిలో గ్రీటింగ్ కార్డులను చెప్పవచ్చు. కొత్త సంవత్సరం వస్తోందంటే ఒకప్పుడు గ్రీటింగ్ కార్డులదే రాజ్యం. ప్రతి షాపు ముంగిట ప్రత్యేకంగా టెంట్‌లు వేసి మరీ వీటిని విక్రయించే వారు. ప్రస్తుతానికి వాటికి కాలం చెల్లింది. ఫోన్లలో ఎస్ఎంఎస్‌లు, వాట్సప్‌లు, ఈ మెయిల్స్ పెరిగిపోవడంతో వీటి వంకచూసే వారు ఏటికేడూ తగ్గిపోతున్నారు. ఈ ఏడాది విక్రయదారులు ప్రత్యేకంగా దుకాణాలు వేస్తే అక్కడ విక్రయాలు లేక వెలవెల పోతున్నాయి.







పోలీసు కవాతు

కదిరి డిసెంబర్ 31 (మనం ప్రతినిధి): డిసెంబర్ 31వ తేది రాత్రి పట్టణంలో ఎలాంటి అవాంచనియ సంఘటనలు జరుగకుండ ముందస్తు చర్యగా కదిరి డి.యస్.పి. శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని కాలేజి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఇందిరాగాంధి సర్కిల్, జీవిమాను సర్కిల్, యం.జి.రోడ్ మీదుగా పట్టణ స్టేషన్ వరకు పోలీసు కవాత్తు నిర్వహించారు. డి.యస్.పి. మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రారంభం రోజున ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు బంధోబస్తు నిర్వహిస్తున్నట్లు మధ్యం సేవించి ద్విచక్రవాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కవాత్తులో సి.ఐ.లు గోరంట్ల మాధవ్, మన్సూరోద్దీన్, యస్.ఐ.లు హేమంత్, సహదేవరెడ్డి, గోపాలుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలకు అనంత జట్టు ఎంపిక



ఫుట్‌బాల్ క్రీడాకారులతో అసోసియేషన్ నాయకులు

అనంతపురం స్పోర్ట్స్, డిసెంబర్ 31 మనం న్యూస్: ఈనెల 2వ తేదీన కృష్ణ జిల్లా మైలవరంలో జరిగే అంతర్‌జిల్లా సీనియర్ ఫుట్‌బాల్ టోర్నీకి అనంతపురం జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు అనంతపురం జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, కోశాధికారి భాస్కర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి ఈరన్నగౌడ్‌లు తెలిపారు. స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపిక జరిగిందని జిల్లా కార్యదర్శి నాగరాజు తెలిపారు. సురేంద్ర, నారాయణస్వామి, మంజునాథ్, హిందుకుమార్, కిశోర్‌బాబు, రవి, వంశీకృష్ణా, పవన్, మహేష్, అజిత్, సలీమ్, మోహన్, చిన్నరాజ, శివకుమార్, ఈశ్వర్‌ప్రసాద్, సాయికుమార్, మణికంఠ, రియాజ్, సోమేష్, సునీల్‌కుమార్‌లు జట్టుకు ఎంపికయ్యారు. కోచ్‌గా రియాజ్ వ్యవహరిస్తారని తెలిపారు.

జన్మభూమికి సమగ్ర సమాచారంతో హాజరు కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ సత్యనారాయణ

పుట్టపర్తి(డిసెంబర్31)మనం న్యూస్: జనవరి 2వ తేదీ నుంచి జరిగే జన్మభూమి మాఊరు కార్యక్రమానికి ప్రభుత్వ శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని పుట్టపర్తి ఎంపిడిఓ సుబహాన్ పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం పుట్టపర్తి ఎంపిడిఓ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు జన్మభూమిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ జన్మభూమి జరిగే అన్ని రోజులు అధికారులు, విదిగా హాజరు కావాలని ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, చేయాల్సిన అంశాలపై సమగ్ర సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవాలని ప్రజలు, ప్రజాప్రతినిదులు ఎక్కడైనా ప్రశ్నిస్తే వారికి వివరించడానికి సిద్దంగా వుండాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జన్మభూమిలో ఖచ్చితంగావుండాలని గైర్హాజరయ్యే అధికారులు ప్రభుత్వ చర్యలు చేపడుతామన్నారు. జన్మభూమికి వెళ్లే ఆయా గ్రామాలలో స్థానిక ప్రజాప్రతినిదులను ఆహ్వానించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణతో పాటు పాలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

మార్కెట్ బంద్‌తో వినియోగదారులకు తప్పని తిప్పలు



కళ్యాణదుర్గం, డిసెంబర్ 31, మనం న్యూస్: తమ డిమాండ్ల పరిష్కారం కోసం స్థానిక కూరగాయల వ్యాపారులు మూడు రోజులుగా కూరగాయల మార్కెట్‌ను బంద్‌చేశారు. దీంతో వినియోగదారులకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వ్యాపారస్తులు కనీసం తోపుడుబళ్ళపై కూడా కూరగాయలను విక్రయించేందుకు అడ్డుపడుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు పట్టణవాసులకు తీవ్ర సమస్యగా ఏర్పడింది. కూరగాయల మార్కెట్ తరలింపు విషయంలో ఇటీవల మున్సిపల్ సిబ్బంది, వ్యాపారస్థుల మధ్య గందరగోళం చోటుచేసుకుంది. ఈ క్రమంలో మార్కెట్ రామన్న తీవ్ర ఆగ్రహానికి లోనై గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సమస్యను స్థానిక వ్యాపారస్తులు జటిలం చేస్తూ మార్కెట్‌ను మూసివేసి నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కీ రామలక్ష్మిగోవిందప్ప గ్రామీణ ప్రాంతాల నుండి తీసుకువచ్చే కూరగాయలను తోపుడుబళ్ళు, చిల్లర దుకాణాల్లో ఏర్పాటు చేయించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. దీంతో తొలత వినియోగదారులకు ఊరట కలిగింది. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





విద్యార్థులకు కరాటే చాలా ముఖ్యం



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఇలియాజ్

కదిరి డిసెంబర్ 31 (మనం ప్రతినిధి): కదిరి పట్టణంలోని నారాయణ స్కూల్ ఆవరణంలో కరాటే మాస్టర్ అక్బర్ అలి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు కరాటే పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ స్కూల్ డీన్ పద్మజారెడ్డి, ఇన్సాఫ్ నాయకులు ఇలియాజ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులు, ప్రతి విద్యార్థిని, విద్యార్థులు కరాటే చాలా అవసరం అన్నారు. కరాటే పోటీలలో అమ్మాయిలు, అబ్బాయిలు అభురపరిచే విధంగా చేతులతో పెంకులు పగలకొట్టడం, తలతో ఇటుకలు, మేకులపై పడుకొని బండలు కొట్టించుకోవడం ఇలాంటి సాహసాలు చేయ్యాలంటే కరాటేలో నైపుణ్యంతో పాటు ఎంతో ధైర్యం వస్తుందని వారు పేర్కొన్నారు. కరాటేలో ప్రతిభ కనపరచిన విద్యార్థిని, విద్యార్థులకు బెల్టులు, ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమములో అమర్‌నాథ్, శాంతారాజ్, మాలంగ్, బాబాఫక్రొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత




సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే చాంద్‌బాష

కదిరి, డిసెంబర్ 31 (మనం ప్రతినిధి): కదిరి పట్టణంలోని వాణీవీధిలో కాపురముంటున్న రంగిశెట్టి మోహన్ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో వివిధ ఆసుపత్రులలో వైద్యం పొందాడు. స్తోమతకు మించిన ఖర్చులతో అప్పులు చేసి వైద్యం చేసిన చివరికి చనిపోయినాడు. అతని భార్య భాగ్యలక్ష్మి ఆర్థిక సహాయం చేసి కుటుంబాన్ని కాపాడాలని సీఎం. సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధితుడి భార్యకు లక్ష పదివేల రూపాయలు చెక్కును మంజూరు చేసారు. ఈ చెక్కును ఆదివారం కదిరి శాసనసభ్యులు చాంద్‌బాష నివాసంలో భాగ్యలక్ష్మికి చెక్కును పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అరవింద్‌బాబు, మాజీ జడ్పీటీసీ అంజినప్పనాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

10
మనం మార్గం
సోమవారం
1 | జనవరి
2018
www.manamnews.com

దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జాగ్రఫీ

1. కిందివాటిలో ట్రోపియన్ నైసర్గిక స్వరూపంగా దేన్ని అభివర్ణిస్తారు?
1) దక్కన్ పీఠభూమి
2) ఉత్తర మైదానాలు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

2. హరిశ్చంద్ర కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఛత్తీస్‌గఢ్ 4) అసోం

3. కిందివాటిలో సరికాని జత ఏది?
1) అజంతా గుహలు - మహారాష్ట్ర
2) బాబుబుడాన్ కొండలు - అసోం
3) పళని కొండలు - తమిళనాడు
4) వావుల్‌మలై శిఖరం - కర్ణాటక

4. నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం ఏది?
1) అనైముడి 2) ఉదకమండలం
3) దొడబెట్ట 4) కల్సూభాయ్

5. పశ్చిమ కనుమలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
1) ఇవి ఉత్తరాన తపతి నది నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయి
2) తూర్పు కనుమలతో పోలిస్తే వీటి ఎత్తు తక్కువ
3) ఇవి పీఠభూమి వైపు కంటే అరేబియా సముద్రం వైపు అధికంగా వాలి ఉంటాయి
4) ఇవి సుమారు 1600 కి.మీ. పొడవు విస్తరించి ఉన్నాయి

6. జీవవైవిధ్య ప్రాంతమైన 'సైలెంట్ వ్యాలీ' ఏ రాష్ట్రంలో ఉంది?
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) పశ్చిమ బెంగాల్

7. దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) గోవా 4) కర్ణాటక

8. దిల్వారా దేవాలయం ఏ పర్వతాల్లో ఉంది?
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

9. పశ్చిమ కనుమల్లో, ద్వీపకల్ప పీఠభూమిలో అతి ఎత్తైన శిఖరం ఏది?
1) గురుశికార్ 2) అనైముడి
3) సారమతి 4) దూప్‌గఢ్

10. అనైముడి శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
1) కర్ణాటక 2) కేరళ
3) తమిళనాడు 4)మహారాష్ట్ర

11. పర్వతాలు, ఎత్తైన శిఖరాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?
1) ఆరావళీ పర్వతాలు - గురుశికార్
2) అన్నామలై కొండలు - అనైముడి
3) సాత్పూర శ్రేణులు - దూప్‌గఢ్
4) రాజమహల్ కొండలు - సారమతి

12. సాత్పూర శ్రేణులు ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నాయి?
1) నర్మద, సోన్ 2) నర్మద, తపతి
3) నర్మద, చంబల్ 4) తపతి, చంబల్

13. గ్రానరీ ఆఫ్ కేరళ అని పిలిచే కనుమ ఏది?
1) బోర్ ఘాట్ 2) థాల్ ఘాట్
3) బాల్ ఘాట్ 4) పాల్ ఘాట్

14. కొడైకెనాల్ వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
1) పళని కొండలు
2) నీలగిరి కొండలు
3) అన్నామలై కొండలు
4) ఇలైమలై కొండలు

15. వింధ్య పర్వతాలు, సాత్పూర పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) తపతి 2) నర్మద
3) సోన్ 4) చంబల్

16. సాత్పూర, అంజతా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) తపతి 2) నర్మద
3) సబర్మతి 4) గోదావరి

17. మౌంట్ అబూ వేసవి విడిది కేంద్రం ఏ పర్వతాల్లో ఉంది?
1) సాత్పూర పర్వతాలు
2) వింధ్య పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

18. రూఫ్ ఆఫ్ ది సౌత్ అని ఏ రాష్ట్రాన్ని పిలుస్తారు?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) ఛత్తీస్‌గఢ్ 4) కర్ణాటక

19. భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించే పర్వత శ్రేణులేవి?
1) ఆరావళి పర్వతాలు
2) పశ్చిమ కనుమలు
3) వింధ్య, సాత్పూర పర్వతాలు
4) సహ్యాద్రి పర్వతాలు

20. క్వీన్ ఆఫ్ హిల్‌స్టేషన్స్ అని దేన్ని పిలుస్తారు?
1) మౌంట్ అబూ 2) ఊటీ
3) కొడైకెనాల్ 4) పచ్‌మరి

21. పచ్‌మరి వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
1) మహాదేవ్ కొండలు
2) కైమోర్ శ్రేణులు
3) రాజమహల్ కొండలు
4) పళని కొండలు

22. పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు ఎక్కడ కలుసుకుంటాయి?
1) కార్డయమ్ 2) షవరాయ్
3) పళని 4) నీలగిరి

23. మైకాల్ పర్వత శ్రేణి ఎక్కడ వ్యాపించి ఉంది?
1) రాజస్థాన్ 2) తమిళనాడు
3) హరియాణా 4) ఛత్తీస్‌గఢ్

24. భారత ద్వీపకల్పంలో సహ్యాద్రి పర్వత శ్రేణి అని పిలిచే పర్వత శ్రేణి ఏది?
1) పశ్చిమ కనుమలు
2) నీలగిరి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

25. షవరాయ్ పర్వతాలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) గుజరాత్

26. హిమాలయ పర్వత వ్యవస్థ ఏ యుగానికి చెందింది?
1) పూర్వ కేంబ్రియన్
2) పేలియోజోయిక్
3) మీసోజోయిక్ 4) టెర్షియరీ

27. ఉత్కళ మైదానంలో ఉన్న ప్రముఖ డెల్టా ఏది?
1) పెన్నా 2) కావేరి
3) మహానది 4) గంగానది

28. జతపరచండి

తీరం	రాష్ట్రం
i. సర్కార్ తీరం	a. పశ్చిమ బెంగాల్
ii. వంగ తీరం	b. ఒడిశా
iii. కోరమాండల్ తీరం	c. ఆంధ్రప్రదేశ్
iv. ఉత్కళ తీరం	d. తమిళనాడు

1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-c, ii-a, iii-b, iv-d
4) i-c, ii-a, iii-d, iv-b

29. దివైర్, దేసూరి, పిప్లిఘాట్ తదితర కనుమలు ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?
1) పశ్చిమ కనుమలు
2) తూర్పు కనుమలు
3) ఆరావళీ పర్వతాలు
4) వింధ్య, సాత్పూర పర్వతాలు

30. థాల్ ఘాట్, బోర్ ఘాట్, పాల్ ఘాట్ తదితర కనుమలు ఏ పర్వతాల్లో ఉన్నాయి?
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర శ్రేణులు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

31. కల్సూభాయ్ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) కేరళ
3) కర్ణాటక 4) తమిళనాడు

32. కేరళలో నీలగిరి కొండల తర్వాత విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలను ఏమంటారు?
1) బూబు బుడాన్ కొండలు
2) ఇలైమలై పర్వతాలు
3) పంచమలై కొండలు
4) కైమూర్ పర్వత శ్రేణి

33. కిందివాటిలో అతిపురాతన ముడుత పర్వతాలేవి?
1) హిమాలయాలు
2) ఆరావళి పర్వతాలు
3) పశ్చిమ కనుమలు
4) వింధ్య పర్వతాలు

34. గౌరీశంకర్ శిఖరం ఏ పర్వతాల్లో ఉంది?
1) హిమాలయాలు
2) సహ్యాద్రి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

35. భారతదేశంలోనే ఎత్తైన జోగ్/జొరసొప్పా జలపాతం ఏ నదిపై ఉంది?
1) కావేరి నది 2) శివ సముద్రం
3) జోగ్ నది 4) శరావతి

36. తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?
1) బసాల్ట్, నీస్ 2) గ్రానైట్, బసాల్ట్
3) ఖొండాలైట్, షిస్ట్
4) ఖొండాలైట్, చార్నోకైట్

37. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మెరీనా బీచ్ - తమిళనాడు
2) కోవలం బీచ్ - కేరళ
3) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
4) గంగాసాగర్ బీచ్ - గుజరాత్

38. కిందివాటిలో తమిళనాడుకు చెందని కొండలేవి?
1) జువ్వాది కొండలు
2) మైకాల్ పర్వతాలు
3) గొండుమలై కొండలు
4) పంచమలై కొండలు

39. కేరళలోని తీరాన్ని ఏమంటారు?
1) కెనరా తీరం 2) కొంకణ్ తీరం
3) మలబార్ తీరం 4) చోళ తీరం

40. అష్టముడి, వెంబనాడ్ సరస్సులు ఏ తీరంలో ఉన్నాయి?
1) కోరమండల్ 2) కొంకణ్
3) మలబార్ 4) వంగ

41. ఆటుపోటులకు ప్రసిద్ధి చెందిన మైదానం?
1) ఉత్కళ మైదానం
2) గుజరాత్ మైదానం
3) కొంకణ్ మైదానం
4) కేరళ మైదానం

42. మహారాష్ట్రలోని తీర మైదానాన్ని ఏమని పిలుస్తారు?
1) మలబార్ మైదానం
2) వంగ మైదానం
3) కొంకణ్ మైదానం
4) రాణ్ ఆఫ్ కచ్ మైదానం

43. లాగూన్‌లు, కాయల్స్‌కు ప్రసిద్ధి చెందిన తీరం ఏది?
1) మలబార్ తీరం 2) ఉత్కళ తీరం
3) కొంకణ్ తీరం 4) వంగ తీరం

44. దక్కన్ పీఠభూమికి, కొంకణ్ మైదానానికి మధ్య ఉన్న ముఖ్యమైన దారులేవి?
1) థాల్‌ఘాట్, పాల్‌ఘాట్
2) పాల్‌ఘాట్, పెన్‌కోట్లై ఖాళీ ప్రదేశం
3) పాల్‌ఘాట్, బోర్‌ఘాట్
4) బోర్‌ఘాట్, థాల్‌ఘాట్

45. మహారాష్ట్రలో అతి ఎత్తైన గిరి విహార స్థలం ఏది?
1) పంచ్‌గని 2) మహాబలేశ్వర్
3) మతేరాన్ 4) చికల్‌దానా

46. మలబార్ తీరంలోని వెనుక జలాలను ఏమని పిలుస్తారు?
1) కొర్స్ 2) థరియన్
3) కాయల్స్ 4) కోస్

47. కళింగ తీరమైదానం ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) కర్ణాటక

48. కిందివాటిలో తూర్పు కనుమలకు చెందని కొండలేవి?
1) పంచమలై కొండలు
2) షెవరాయ్ కొండలు
3) పాలకొండలు 4) పళని కొండలు

49. నిమజ్జిత తీరం అని దేన్ని పిలుస్తారు?
1) రాణ్ ఆఫ్ కచ్ తీరం
2) కోరమండల్ తీరం
3) మలబార్ తీరం 4) కొంకణ్ తీరం

50. బసాల్ట్ నేలలకు ప్రసిద్ధి చెందిన తీర మైదానం ఏది?
1) కొంకణ్ మైదానం
2) కెనరా మైదానం
3) మలబార్ మైదానం
4) వంగ మైదానం

51. యాలకుల కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
1) కర్ణాటక 2) గోవా
3) కేరళ 4) మహారాష్ట్ర

52. పశ్చిమ కనుమలు.. నీలగిరి కొండలను ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) గూడూరు 2) గుడలూరు
3) కొడైకెనాల్ 4) కన్యాకుమారి

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 2;	6) 1;	7) 4;	8) 4;
9) 2;	10) 2;	11) 4;	12) 2;
13) 4;	14) 1;	15) 2;	16) 1;
17) 4;	18) 4;	19) 3;	20) 2;
21) 1;	22) 4;	23) 4;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 4;
29) 3;	30) 3;	31) 1;	32) 2;
33) 2;	34) 1;	35) 4;	36) 4;
37) 4;	38) 2;	39) 3;	40) 3;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 2;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 1;	51) 3;	52) 2.

ప్రవేశాలు

బిట్‌శాట్ - 2018

దేశంలోనే ప్రతిష్టాత్మక విద్యా సంస్థ.. బిట్స్ పిలానీ 2018లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే బిట్‌శాట్-2018కి ప్రకటన విడుదల చేసింది.

- **కోర్సులు:** బీఈ (కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ.
- అర్హత: 60 శాతం అగ్రిగేట్ మార్కులతో ఇంటర్మీడియెట్ ఎంపీసీ/10+2 ఉత్తీర్ణత. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ప్రతి సబ్జెక్టులో 50 శాతం మార్కులు రావాలి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు రుసుం: రూ.2750 (మహిళలకు రూ.2250)
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 13, 2018
- వెబ్‌సైట్: www.bitsadmission.com

ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
కరెంట్ అఫైర్స్

1. 2017 జూలై 13న చైనాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త లియు జియావోబో మరణించారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఏ సంవత్సరంలో లభించింది?
   1) 2008 2) 2009
   3) 2010 4) 2011
2. 2017 జూలైలో 18వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించారు?
   1) మాడ్రిడ్ 2) న్యూయార్క్
   3) టోరాంటో 4) దుబాయ్
3. 2017 జూలై 15న ప్రతిష్టాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ టైటిల్‌ను కైవసం చేసుకున్న క్రీడాకారిణి ఎవరు?
   1) వీనస్ విలియమ్స్
   2) ఏంజెలిక్ కెర్బర్
   3) గార్బిన్ ముగురుజా
   4) కరోలిన్ వోజ్నియాకి
4. 2017 మార్చిలో 'సెంటర్స్ ఫర్ మెడికేర్ అండ్ మెడికెయిడ్ సర్వీసెస్'కు సారధిగా నియమితురాలైన భారతీయ అమెరికన్ ఎవరు?
   1) అంజలి త్రిపాఠి 2) టీనా షా
   3) ప్రమీలా జయపాల్ 4) సీమా వర్మ
5. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?
   1) మార్చి 12 2) మార్చి 15
   3) ఏప్రిల్ 12 4) ఏప్రిల్ 15
6. గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు (2016)కు ఏ దర్శకుడిని ఎంపిక చేశారు?
   1) రామ్ మధ్వానీ 2) రామ్‌రెడ్డి
   3) హేమంత్‌రావు
   4) రాజేంద్రసింగ్ బాబు
7. 2017 మార్చిలో అమెరికాలో ప్రతిష్టాత్మక 'రీజెనెరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీలో మొదటి స్థానంలో నిలిచిన భారతీయ అమెరికన్ టీనేజర్ ఎవరు?
   1) ఇంద్రాణి దాస్ 2) అర్జున్ రమణి
   3) అర్చనా వర్మ 4) వృందా మదన్
8. కిందివాటిలో ప్రస్తుతం ఏ దేశానికి మహిళా ప్రధానమంత్రి లేరు?
   1) నార్వే 2) బంగ్లాదేశ్
   3) యునైటెడ్ కింగ్‌డమ్
   4) నెదర్లాండ్స్
9. బ్రిటన్‌కు చెందిన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్‌ఈ)' 2017కు ప్రకటించిన ఉత్తమ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 8వ ర్యాంక్ సాధించిన భారత విద్యా సంస్థ ఏది?
   1) భారతీయార్ యూనివర్సిటీ - కోయంబత్తూర్
   2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
   3) జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
   4) విశ్వభారతి యూనివర్సిటీ - కోల్‌కతా
10. ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని (వరల్డ్ కిడ్నీ డే) ఏ రోజున నిర్వహిస్తారు?
    1) జనవరి రెండో గురువారం
    2) ఫిబ్రవరి రెండో గురువారం
    3) మార్చి రెండో గురువారం
    4) ఏప్రిల్ రెండో గురువారం
11. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సుభాష్ గార్గ్ 2) శక్తికాంత దాస్
    3) మైకేల్ పాత్రా 4) బి.పి.కనుంగో
12. భారత ప్రభుత్వం.. బ్రిటిష్ విధానానికి అనుగుణంగా ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సరాన్ని ఎప్పుడు ఆమోదించింది?
    1) 1857 2) 1867
    3) 1877 4) 1887
13. కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ సీఎస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఆయన ఏ హైకోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు?
    1) ఢిల్లీ హైకోర్టు 2) కలకత్తా హైకోర్టు
    3) పాట్నా హైకోర్టు
    4) గుజరాత్ హైకోర్టు
14. ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సర విధానానికి స్వస్తి పలికి, జనవరి - డిసెంబర్ ఆర్థిక సంవత్సరానికి మారాలని సూచించిన ఆర్థిక వ్యవహారాల స్థాయి సంఘానికి నేతృత్వం వహించిందెవరు?
    1) మల్లికార్జున్ ఖర్గే 2) పి.చిదంబరం
    3) సచిన్ పైలట్ 4) వీరప్ప మొయిలీ
15. న్యూయార్క్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ వేసిన ఏ చిత్రం రూ.11 కోట్లకు అమ్ముడుపోయింది?
    1) శకుంతల 2) అహల్య
    3) దమయంతి 4) సరస్వతి
16. మార్టిన్ లండ్‌స్టెడ్ ఏ కంపెనీకి ప్రెసిడెంట్, సీఈవోగా ఉన్నారు?
    1) ఫోర్డ్ 2) వోల్వో
    3) జనరల్ మోటార్స్ 4) టయోటా
17. ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ప్రకారం ప్రపంచంలో నివాసయోగ్యమైన అత్యంత చౌక నగరం?
    1) ఆల్మటి, కజకిస్థాన్
    2) లాగోస్, నైజీరియా
    3) కరాచీ, పాకిస్థాన్
    4) బుకారెస్ట్, రుమేనియా
18 ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సర్వే ప్రకారం భారత్‌లో అత్యంత చౌక అయిన నగరం ఏది?
    1) చెన్నై 2) ముంబై
    3) బెంగళూరు 4) న్యూఢిల్లీ
19. ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?
    1) హాంగ్‌కాంగ్ 2) సింగపూర్
    3) జ్యూరిచ్ 4) కోపెన్‌హాగెన్
20. భారత్‌లో పర్యటించిన షౌకతాలీ సోధున్ ఏ దేశానికి ఉప ప్రధానమంత్రి
    1) అజర్‌బైజాన్ 2) మాల్దీవులు
    3) ఆర్మీనియా 4) మారిషస్
21. ప్రముఖ బహుళజాతి ఉత్పత్తి సంస్థ వోల్వో ఏ దేశానికి చెందింది?
    1) స్వీడన్ 2) నార్వే
    3) నెదర్లాండ్స్ 4) జర్మనీ
22. కె.సి.కె అంతర్జాతీయ అవార్డులను ఏ రంగంలో విశిష్ట కృషి చేసినవారికి ప్రదానం చేస్తారు?
    1) చలనచిత్ర రంగం 2) పత్రికా రంగం
    3) సామాజిక సేవ 4) ప్రజా సేవ
23. ఫోర్బ్స్ 'ప్రపంచ బిలియనీర్లు - 2017' జాబితాలో ముకేశ్ అంబానీకి ఏ స్థానం లభించింది?
    1) 31 2) 41 3) 33 4) 43
24. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో రెండో స్థానాన్ని పొందిన వారెన్ బఫెట్ ఏ సంస్థకు అధిపతి?
    1) అమెజాన్ 2) ఒరాకిల్
    3) వెరైజాన్ 4) బెర్క్‌షైర్ హతవే
25. ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో 26వ స్థానం దక్కించుకున్న భారతీయ మహిళ ఎవరు? (ఈ జాబితాను 2017, మార్చిలో విడుదల చేశారు)
    1) కిరణ్ మజుందార్ షా
    2) చందా కొచ్చర్
    3) సావిత్రి జిందాల్
    4) అరుంధతీ భట్టాచార్య
26. ఫార్చ్యూన్ ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల జాబితాలో అగ్రస్థానం ఎవరికి లభించింది?
    1) థియో ఎప్‌స్టీన్ 2) జాక్ మా
    3) పోప్ ఫ్రాన్సిస్ 4) మెలిందా గేట్స్
27. ఇంటర్నెట్ సంస్థ టికోనా నెట్‌వర్క్స్‌కు చెందిన 4జీ వ్యాపారాన్ని రూ.1600 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ ఏది?
    1) వొడాఫోన్ 2) ఎయిర్‌టెల్
    3) రిలయన్స్ జియో 4) బీఎస్ఎన్ఎల్
28. 'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రముఖ టీవీ చానల్ 'సీఎన్‌బీసీ టీవీ18' ఏ రాష్ట్రానికి ప్రదానం చేసింది?
    1) మహారాష్ట్ర 2) తెలంగాణ
    3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్
29. 2017 మార్చి 28, 29 తేదీల్లో జీ-20 ఫ్రేమ్‌వర్క్ వర్కింగ్ గ్రూప్ (ఎఫ్‌డబ్ల్యూజీ) సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది?
    1) పనాజీ 2) న్యూఢిల్లీ
    3) వారణాసి 4) భోపాల్
30. 2017 మార్చిలో అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ మ్యాగజైన్ 'బ్యారన్స్', వరల్డ్ 30 బెస్ట్ సీఈవోల జాబితాను విడుదల చేసింది. దీనిలో చోటు దక్కించుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ ఎవరు?
    1) దీపక్ పరేఖ్ 2) రానా కపూర్
    3) ఆదిత్య పూరి 4) దీపక్ మిశ్రా
31. భారత క్రికెట్ జట్టు బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీని ఏ దేశాన్ని ఓడించి కైవసం చేసుకుంది?
    1) వెస్టిండీస్ 2) ఇంగ్లండ్
    3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

సమాధానాలు

1) 3; 2) 2; 3) 3; 4) 4; 5) 2; 6) 3; 7) 1; 8) 4; 9) 2; 10) 3; 11) 4; 12) 2; 13) 2; 14) 4; 15) 3; 16) 2; 17) 1; 18) 3; 19) 2; 20) 4; 21) 1; 22) 2; 23) 3; 24) 4; 25) 4; 26) 1; 27) 2; 28) 4; 29) 3; 30) 3; 31) 4

జీ-20

ప్రపంచంలోని 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమే జీ-20 లేదా గ్రూప్ ఆఫ్ ట్వంటీ 20. ఇది 1999లో ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంగా ఏర్పడింది. అయితే 2008లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం తర్వాత ఇది దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుగా రూపాంతరం చెందింది. ఈ వేదికలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలను చర్చిస్తారు. జీ-20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సంస్థకు కూడా సభ్యత్వం ఉంది. జీ-20 దేశాలు.. ప్రపంచంలో మూడింట రెండింతల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 85 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం వాటా కలిగి ఉన్నాయి. జీ-20 తొలి శిఖరాగ్ర సదస్సును 2008 నవంబర్‌లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి.లో నిర్వహించారు.

12వ జీ-20 సదస్సు

12వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2017 జూలై 7, 8 తేదీల్లో జర్మనీలోని హాంబర్గ్ నగరంలో నిర్వహించారు.



ఈ సదస్సుకు సౌదీ అరేబియా రాజు సల్మాన్ మినహా మిగతా సభ్యదేశాల దేశాధినేతలు లేదా ప్రభుత్వ నేతల హాజరయ్యారు. సౌదీ అరేబియా తరపున ఆ దేశ మంత్రి ఇబ్రహీం అబ్దుల్ అజీజ్ అల్ - అసఫ్ పాల్గొన్నారు. సభ్యదేశాల నాయకులతోపాటు గినియా, నెదర్లాండ్స్, నార్వే, సెనెగల్, సింగపూర్, స్పెయిన్, స్విట్జర్లాండ్, వియత్నాం దేశాల నేతలు కూడా అతిథులుగా పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు కూడా హాంబర్గ్ సదస్సులో పాల్గొనడం విశేషం. వీరిలో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థల అధిపతులున్నారు.

హాంబర్గ్ సదస్సులో నేతలు ప్రధానంగా ఉగ్రవాదంపై చర్చించారు. ఉగ్రవాద స్థావరాలను సమూలంగా నిర్మించాలని, వాటికి నిధులు, ఆయుధాల సరఫరాను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని, నిఘా వర్గాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉగ్రవాదంపై తన గళాన్ని వినిపించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న దేశాలపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద నిర్మూలన కోసం మోదీ 11 అంశాల కార్యాచరణ అజెండాను సదస్సులో ప్రతిపాదించారు.

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతోపాటు వాతావరణ మార్పులు, ప్రపంచ వాణిజ్యం, వలసల సమస్య, పెట్టుబడులు తదితర కీలకాంశాలపై సభ్యదేశాల నేతలు చర్చించారు. వాతావరణమార్పులు తప్ప మిగిలిన కీలకాంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయాన్ని సాధించగలిగాయి. వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. హాంబర్గ్ జీ-20 సదస్సు సందర్భంగా ఐదు బ్రిక్స్ దేశాధినేతల అనధికార సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు.

జీ-20 సదస్సులు

సంవత్సరం	ఆతిథ్య నగరం	దేశం
2008 నవంబర్	వాషింగ్టన్ డిసి	అమెరికా
2009 ఏప్రిల్	లండన్	యూకే
2009 సెప్టెంబర్	పిట్స్‌బర్గ్	అమెరికా
2010 జూన్	టోరంటో	కెనడా
2010 నవంబర్	సియోల్	దక్షిణ కొరియా
2011 నవంబర్	కేన్స్	ఫ్రాన్స్
2012 జూన్	లాస్‌కబోస్	మెక్సికో
2013 సెప్టెంబర్	సెయింట్‌పీటర్స్‌బర్గ్	రష్యా
2014 నవంబర్	బ్రిస్బేన్	ఆస్ట్రేలియా
2015 నవంబర్	అంతాల్యా	టర్కీ
2016 సెప్టెంబర్	హాంగ్‌జూ	చైనా
2017 జూలై	హాంబర్గ్	జర్మనీ

13వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2018లో అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించనున్నారు.

సమస్యలపై యుటిఎఫ్ నిరంతర పోరాటాలు



యుటిఎఫ్ డైరీని ఆవిష్కరిస్తున్న నాయకులు

కౌతాళం డిసెంబర్ 31 (మనం న్యూస్): ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కృష్ణమూర్తి అన్నారు. కౌతాళంలోని స్థానిక హైస్కూల్‌లో 2018 యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయుల సంఘాలలో యుటిఎఫ్ సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్రను పోషిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాటాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు అందరికి విద్య కోసం పాటుపడుతున్నామన్నారు. సిపిఎస్ రద్దు కోసం కలసికట్టుగా పోరాటాలు చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం జగదీశ్వరయ్య, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ, మండల అధ్యక్షుడు అబ్దుల్ సలీం, యుటిఎఫ్ నాయకుడు శివకుమార్‌గౌడ్, రాణికుమారి, బసవరాజు, రాజేశ్‌నాయక్, నారాయణప్ప, కస్తూరిబా గాంధీ బాలికల అధికారిణి అంజలిదేవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రౌడూరులో భూమి రికార్డులు గల్లంతు



కౌతాళం డిసెంబర్ 31 (మనం న్యూస్): మండల పరిధిలోని రౌడూరు గ్రామంలో భూముల రికార్డులు గల్లంతైనా సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఎం డివిజన్ నాయకులు మల్లయ్య, మండల కార్యదర్శి లింగన్నలు ఆరోపించారు. ఆదివారం గ్రామంలో సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెం.1 నుండి 100 సర్వే నెంబర్ వరకు భూములకు సంబంధించి అడంగల్, ఇతర రికార్డులు గల్లంతు కావడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు అన్ని కాలనీల లోను సిమెంటు రోడ్లు, డ్రైనేజిలను నిర్మించాలన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు రాందాసు, నారాయ ణప్ప, మనుమప్ప, శంకరప్ప, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీ రామచంద్ర మిషన్ అధ్వర్యంలో ధాన్య తరగతులు

- ధ్యానం పై అవగాహన ర్యాలీ



పత్తికొండ, డిసెంబర్ 31, మనం న్యూస్ ః శ్రీ రామ చంద్ర మిషన్ హర్ట్ ఫుల్ నెస్ అధ్వర్యంలో అధ్యాత్మిక గురువు శ్రీ కమలేష్ .డి.పటేల్ గారి తో ఉచిత ధాన్య తరగతులు నిర్వహిస్తున్నటు ప్రశిక్షడు అంజినేయులు తెలిపారు. ప్రశిక్షురాలు శ్యామల మాట్లాడుతూ యంత్రిక జీవన విధానంలో ధాన్యం ఏంత గానో అవసరం అని ఈ నెల 1,2,3 తారీఖులలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు శ్రీ రామచంద్ర మిషన్ వేదికగా ఉచిత ధ్యాన తరగతులను నిర్వహిసున్నమని ఒకటవ తారీఖున రిలాక్షన్ రెండవ రొజున పునరుజ్జీవనం సరళీకృతం చెసుకొనుట చివరి రొజున నీ అంతరాత్మతో అనుసంధానం అద్యాత్మిక ధ్యానతరగతులు నిర్వ హిస్తున్నమని ప్రజలు పెద్ద సంఖ్యలో హజరు కావలని కోరారు.

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి



సమావేశాన్ని బహిష్కరించిన ప్రాజాప్రతినిధిలు



మాట్లాడుతున్నా నోడల్ ఆఫిసర్ లక్ష్మిప్రసాద్



ఎంపిడిఓకు వినతిపత్రంఅందిస్తున్నా దృశ్యం

హొళగుంద, డిసెంబర్ 31 (మనంన్యూస్)ః వచ్చే నెల 2వతేది నుండి11వతేది వరకు జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని నోడల్ ఆఫిసర్ లక్ష్మిప్రసాద్ తహాశీల్దార్ సతీష్,ఎంపిడిఓ మేరి మండల ప్రజలకు,ప్రాజాప్రతినిధులను కోరారు ఆదివారం మండల పరిషత్ కార్యలయంలో సమావేశం నిర్వహించారు. 2వ తేదిన హొన్నూర్,మార్లమడికి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రజలు ఇచ్చే ఆర్జీలను స్వికరిస్తామన్నారు. అధేవిధంగా 3వతేదిన పెద్దగోనేహళ్,ఎండిహళ్లి గ్రామాల్లో, 4వ తేదిన వందవాగలి, గజ్జహళ్లి గ్రామాల్లో 5వ తేదిన హెబ్బటం,లింగంపల్లి గ్రామాల్లో, 6వ తేదిన సమ్మతగేరి, కోగిలతోట గ్రామాల్లో, 8వతేదిన నెరణికి, సుళవాయి, 9వతెదిన నెరణికితాండ, ఎల్లార్తి గ్రామాల్లో,10వ తేదిల్లో ఇంగళదహళ్,చిన్నాహ్యాట గ్రామాల్లో 11వతేదిన హొళగుంద గ్రామాల వారిగా గ్రామ సభలు నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. ఈ సందర్బంగా ఎంపిటిసి సభ్యులు, సర్పంచేలు అభ్యంతరం వ్యక్తం చేస్తు గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకు సమస్యలు పరిష్కరంకాలేదని మళ్లి ఇప్పుడు జన్మభూమి మాఊరు అంటు కార్యక్రమాలు నిర్వహించడం దండగా అంటు సభ్యులు మల్లికార్జున, కెంచప్ప, వన్నూర్‌సాబ్ సర్పంచులు మల్లికార్జున,చంద్రన్న సమావేశాన్ని బహిష్కరించారు. గ్రామంలో మాకు ఓట్లు వేసి గెలిపించినా వారంత మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. ఎ పనులు చేశారు.చెప్పిన సమస్యలు ఎమిపరిష్కరిస్తారని నిలదీస్తున్నారని వారు అధికారులకు చెప్పారు. రేపు గ్రామాల్లో వచ్చి ప్రజలకు ఎమి చెబుతారని ప్రశ్నించారు.ప్రజలు చెప్పిన సమస్యలకు పరిష్కరిస్తామని అనుకుంటే గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించాని చెబుతు ఎంపిడిఓ మేరికి వినతి పత్రం అందించారు. ఈ సమావేశానికి వివిధ శాఖాధికార్లు హజరైయ్యారు.

అందరి సహకారంతో జన్మభూమిని విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడివో బంగారమ్మ

కౌతాళం డిసెంబర్31 (మనం న్యూస్): అందరి సహకారంతో కౌతాళం మండలంలో 2వ తేది నుండి 11వ తేది వరకు జరుగుతున్న 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపిడివో బంగారమ్మ అన్నారు. ఆదివారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో జన్మభూమి కార్యక్రమంపై అధికారులు, సర్పంచులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. గ్రామాలలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల వారు ఎవరైనా విదేశాలలో ఉన్నట్లయితే వారి సహకారంతో అభివృద్దికి తమ వంతుగా ప్రయత్నాలు చేయాలన్నారు. పేదరిక నిర్మూలన ప్రభుత్వ లక్ష్యాల సాధన కోసం చిత్తశుద్ధితో పనిచేద్దామన్నారు. 2న నదిచాడి, కుంబళనూరు, 3న కాత్రికి, బాపురం, లింగాలదిన్నె, 4న రౌడూరు, ఉప్పరహాళ్, 5న బదినేహాళ్, కుంటనహాళ్, 6న తోవి, ఎరిగేరి, 7న కామవరం, ఉరుకుంద, 8న చిరుతాపల్లి, మల్లనహట్టి, చూడి, 9న హాల్వి, వల్లూరు, 10న గోతులదొడ్డి, గుడికంబాలి, 11న పొదలకుంట, సులేకేరి, కౌతాళంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి లక్ష్మి, తహశీల్దార్ మల్లికార్జున, ఈవోఆర్‌డి సూర్యనారాయణ, మండల ఏఈలు సోమన్న, మద్దిలేటి, రంగస్వామి, ఏవో నరసింహులు, ఏపిఎం జనార్ధన్, ఏపివో కృష్ణమూర్తి, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రేపటి నుంచి జన్మభూమి

దేవనకొండ డిసెంబర్ 31 మనం న్యూస్ః ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టిన జన్మభూమిలో బాగంగా మండలంలో రేపటి మంగళవారం నుండి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్న స్థానిక తహాశీల్దార్ బాలగణేషయ్య తెలిపారు.ఆదివారం ఆయబ మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు మండల టీంలను రెండు బాగాలుగా విభజించారని అందులో తహాశీల్దార్ టీంగా తహాశీల్దార్ పిఆర్ ఎఇ వెలుగు ఎపియం హెల్త్ ఆఫీసర్ ఎఇఒ ఆర్‌ఐ సిఆర్‌పి గంగన్న యన్‌ఆర్‌జిఇయస్ ఇసి హౌసింగ్ ఎఇ నాయుడు విధ్యుత్ ఎఇ ఐసిడియస్ సంజీవరాయుడు ఇఒ పిఆర్,ఆర్‌డి యంపిడిఒ టీం యంపిడిఒ ఆర్‌డబ్ల్యుయస్ ఎఇ వెలుగు నరసన్న డాక్టర్ ప్రతిభ ఎఒ అల్తాఫ్ అలీఖాన్ ఎయస్‌ఒ నాగేంధ్ర పశువైధ్యులు బాలక్రిష్ణ ఎపిఒ క్రిష్ణ మోహన్ యంఇఒ యోగానంద్ హౌసింగ్ ప్రహ్లాద ట్రాన్స్‌కో లైన్‌మెన్ ఐసిడియస్ ఆరోగ్యమ్మ ప్రాజెక్ట్ ఆఫిసర్ మధు ఇరిగేషన్ ఎఇ సోమన్న రెండు గ్రూపులుగా ఏర్పాటు చేసి వీరిని ఆయా గ్రామాలలో జనవరి 2 నుంచి 11వరకు జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారని లబ్దిదారులు వారి సమస్యలను విన్నవించుకొని అర్జీ ద్వారా విన్నవించుకోవాలని పేర్కొన్నారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

ఆత్మకూరు,డిసెంబర్ 31, మనం న్యూస్: ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను యువత, ప్రజలు ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. పట్టణంలోని వివిధ చర్చిలల్లో ఆదివారం సాయంత్రం నుండి క్రిష్టియన్ మత ఆచారం ప్రకారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు, నూతన సంవత్సర వేడుకులను జరిపేందుకు కేకులను సిద్ధం చేసుకున్నారు. సాయంత్రం 5గం నుండి గౌడ్‌సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, ప్రదాన కూడలిలల్లో పోలీసులు పహారా కాస్తు యువకులు మద్యం సేవించి మోటారు సైకిళ్ళపై వేగంగా వెళ్ళకుండ నియంత్రిస్తున్నారు. రాత్రి 10 తరువాత యువకులు మద్యం సేవించిన వారు ప్రమాదాలకు గురికాకుండా,గొడవలు జరుగకుండా ఉండేందుకు సీఐ ఆద్వర్యంలో ఎస్సై వెంకటసుబ్బయ్య తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మండల ప్రజలకు శుభాకాంక్షలు



దేవనకొండ, డిసెంబర్ 31, మనం న్యూస్ ః దేవనకొండ మండల ప్రజలకు అధికారులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు లోక్ సత్తా పార్టీ ఆలూరు నియోజక వర్గ ఇన్చార్జీ రామదాసు గౌడ్ మండల యంపిపి రామచంధ్ర నాయుడు మరియు కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్‌లు నూతర సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ సోమవారం నూతన సంవత్సరం ప్రారంభమవుతుందని ఈ ఏడాది మండల ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. లోక్ సత్తా పార్టీ నాయకులు ఆదివారం అర్ధరాత్రి కేక్‌ను కట్ చేసి ఒకరొొకరు ఆనందాన్ని పంచుకున్నారు.

2 నుండి జన్మభూమి కార్యక్రమాలు

కొత్తపల్లె,డిసెంబర్ 31, మనం న్యూస్: ప్రజాసమస్యల పరిస్కరం కోసం ప్రభుత్వం చేపట్టుతున్న జన్మభూమి కార్యక్రమాలు 2 వ తేదినుండి ప్రారంభం అవుతున్నట్లు యమ్‌పిడిఓ కమాలాకర్ రావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. 2 న ఎర్రమఠం, 3న ముసలిమడుగు,4న పిగుమ్మడాపురం, శివపురం, 5నగొకవరం, 6న ఎదురుపాడు, 7 నందికుంట, 8 దుద్యాల, 9న కొక్కెరంచ, 10న గువ్వలకుంట్ల, వీరాపురం, 11న కొత్తపల్లె గ్రామాలలో ఉదయం 9గంటలనుండి 1గంటవరకు జన్మభూమి కార్యక్రమం జరుగుతుందని ఆయా గ్రామపంచాయితీల ప్రజలు వారి సమస్యలను జన్మభూమి కమిటి ధృష్ఠికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు.

ముందుకు సాగని పేదవాడి పక్కా గృహాల నిర్మాణం

దొరవారిసత్రం, మనం న్యూస్, డిసెంబర్ 31: ఎన్నో వాగ్దానాలు, పథకాలు, నిబంధనలున్నా పేదరిక నిర్మూలన అనేది అతిశయోక్తిగానే వుంది. దొరవారిసత్రం మండలంలో 46 రెవెన్యూ గ్రామాలతోపాటు మరో చిన్న గ్రామాలు 5 వున్నాయి. పక్కా గృహాలు పూర్తిగా నిర్మించుకోని కుటుంబాలు 30 శాతం వరకు వున్నాయి. అసంపూర్తిగా మధ్యలో ఆపివేయడం, లేక మొండిగోడలు, మరో విధంగా ఇటుకరాళ్లు కనిపిస్తూ కాపురం వుంటున్న ఇళ్లు 15 శాతం వరకు వున్నాయి. కల్లూరు, కల్లూరు కండ్రిగ, మీజూరు, కారికాడు, నాగనేరి, బూదూరు, ఉచ్చూరు, తుంగమడుగు తదితర గ్రామాలలో పేరుకు మాత్రమే పక్కా గృహాలు, లోపలికి వెళ్తే కింద ఇసుక వుంటుంది. మరికొన్ని ఇళ్లలో లోపలికి వెళ్లి చూస్తే ఫ్లోరింగ్, ప్లాస్టరింగ్ వుంటే వెలుపల ప్లాస్టరింగ్ వుండదు. ఇటుకరాళ్లను అమర్చిన గోడలు కనిపిస్తుంటాయి. ఇలా వుంది ఈ మండలంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన స్థితిగతులు. అలాగే పక్కా గృహాలు మంజూరు కావాలంటే అధికార పార్టీ అని ముద్ర వుండాలి. మరోవైపు జన్మభూమి కమిటీకి అనుకూలంగా వుండాలి. ఇలా వుంటేనే పక్కా గృహాలు మంజూరవుతున్నాయని గ్రామస్తులు మనం



న్యూస్‌కి తెలిపారు. ఈ రెండు పరీక్షలు అధిగమించి క్రికెట్‌లో ఫైనల్‌కు చేరినట్లు వచ్చిన లబ్దిదారుడికి ఇళ్లు మంజూరైనట్లు ధృవీకరణ పత్రం తీసుకొని దొరవారిసత్రం హౌసింగ్ కార్యాలయానికి వెళ్తే చాలు..వారు బిల్లులు మంజూరు చేయాలంటే లబ్దిదారులు ఎంతో కొంత ముట్టచెప్పాల్సిందే. అలా చేయనిదే బిల్లులు మంజూరు కావడం లేదు. మంజూరు చేసిన లబ్దిదారు నుంచి బ్యాంకు ఖాతాలో నగదు జమ కావాలంటే అదృష్టం మీద ఆధారపడి వుంటుందని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. బ్యాంకు లావాదేవీలు సక్రమంగా లేనిచో ఆ అకౌంట్లు స్థంభించి పోవడంతో లబ్దిదారుల బాధలు వర్ణనాతీతంగా వుంది. బ్యాంకులలో అవినీతి లేకపోయినా, పక్కా గృహాల లబ్దిదారులను బ్యాంకు అధికారులు సానుకూలంగా సమాధానం చెప్పడంలేదని వాపోయారు. సిమెంటు కొరకు బజారుకు వెళితే రూ.300ల నుంచి రూ.400ల వరకు వుంది. ఒక బస్తాకు ఇంత ధర వుంటే ఇంటి నిర్మాణానికి సుమారు 120 నుంచి 200 బస్తాలవరకు అవసరముంది. ఇది అంతయూ ఒక ఎత్తు అయితే, బేల్దార్లు, మేస్త్రీలకు, సాయంత్రం 5 గంటలకు వారి కూలీ డబ్బులు నవ్వుతూ ఖచ్చితంగా ఇవ్వాలి. లేదంటే మరుసటి రోజు రారు. నేడు పక్కా గృహాలు కట్టే లబ్దిదారులకు అప్పులు పెద్దగా ఎవరూ ఇవ్వడంలేదు. ఎక్కడ చూసినా కరువే. దీంతో ఈ పక్కా గృహాలు ఇందిరమ్మ పథకం నుంచి ఎన్టీఆర్ భరోసా పక్కా గృహాలు తదితర పేర్లతో మారుస్తుండినా, ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. పేద కుటుంబాలవారు ఇంకా నిరుపేదలుగానే మారుతున్నారు. ఈ మండలం సొంత ఇంటి కల నిజంగానే కలగానే వుంది. ప్రస్తుతం ఒక ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం లక్షా 80 వేలు ఇస్తున్నామని ప్రకటించినా, ఆ మొత్తాన్ని పూర్తిగా లబ్దిపొందినవారు ఒక్కరూ కనిపించడంలేదు. ప్రభుత్వమే అధికంగా నిధులు కేటాయించి ఒక ప్రణాళికాబద్ధంగా స్వయంగా నిర్మిస్తే తప్ప పేదల గృహాలు అసంపూర్తిగానే వుండనున్నాయి.

జన్మభూమి- మావూరును విజయవంతం చేయండి

- ఎంపీడీఓ శివయ్య

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, డిసెంబర్ 31: రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2 నుంచి 10వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జన్మభూమి- మావూరు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నాయుడుపేట ఎంపీడీఓ జి.శివయ్య కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. మండలంలో జన్మభూమి-మావూరు కార్యక్రమానికి అధికారులు రెండు టీములుగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తహసిల్దార్ తోపాటు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ పంచాయతీరాజ్ ఎఇ, నీటిపారుదలశాఖ ఎఇ, గృహనిర్మాణశాఖ ఎఇ, వెటర్నరీ అసిస్టెంటు, ఐసిడిఎస్ సూపర్‌వై జర్, ఉపాధిహామీ ఎపిఓ, ఐకెపి ఎపియం, హెల్త్ సూపర్‌వైజర్ ఒక బృందంగా ఏర్పడి జన్మభూ మి-మావూరు కార్యక్ర మంలో పాల్గొంటారని తెలిపారు. ఈ బృందం జనవరి 2 తిమ్మాజీ కండ్రిగ, జనవరి 3 బీమవరం, జనవరి 4 చిగురు పాడు, జనవరి 5 పుదూరు, జనవరి 6 జువ్వల పాళెం, జనవరి 7 మేనకూరు, జనవరి 8 ద్వారకాపురం, జనవరి 9 విన్నమాల, జనవరి 10 కలిపే డు పంచాయతీలలో పాల్గొంటుందని ఆయన తెలిపారు. ఎంపీడీఓ, డిప్యూటీ తహసిల్దార్, ఎంఈఓ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ, వ్యవసాయ శాఖ ఎఓ, వెటర్నరీ అసిస్టెంట్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఐకెపి సిసి, వైద్యాధికారి గొట్టుప్రోలు బృందం కార్యక్రమంలో పాల్గొంటుంది. ఈ బృందం జనవరి 2 చిలమత్తూరు, జనవరి 3 కూచివాడ, జనవరి 4 కాపులూరు, జనవరి 5 పండ్లూరు, జనవరి 6 మరపల్లి, జనవరి 7 అన్నమేడు, జనవరి 8 అరవ పెరిమిడి, జనవరి 9 పూడేరు, జనవరి 10 గొట్టిప్రోలు పంచాయతీలలో జరిగే జన్మభూమి- మావూరు కార్యక్రమంలో పాల్గొంటుందని ఆయన తెలిపారు. జన్మభూమి-మావూరు కార్యక్రమం ఉదయం 10-30 గంటలకు ప్రారంభమై ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ బృందాలు పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా నూతన ఆంగ్ల సంవత్సర సంబరాలు

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, డిసెంబర్ 31: నాయుడుపేట పట్టణంలో 2017 చివరి దినం డిసెంబర్ 31కి వీడ్కోలు పలుకుతూ...2018 ఆంగ్ల సంవత్సరాన్ని స్వాగతం పలుకుతూ ప్రజలు, యువతీయువకులు ఆదివారం రాత్రి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా యువత అర్ధరాత్రి 12 గంటల తర్వాత న్యూ ఈయర్ కేక్‌ను కట్‌చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. పట్టణంలో ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ విగ్రహం పోలీస్ స్టేషన్ ప్రాంతం గాంధీమందిర్ సెంటర్, సిఎస్.తేజ సెంటర్, ప్రభుత్వాసుపత్రి కూడలి, బజారు వీధి కూడ లి తదితర ప్రాంతాల్లో బాణాసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ నూతన ఆంగ్ల సంవత్సర స్వాగత వేడుకలు జరుపుకున్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు యువత సంబరాలపై నిఘావుంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా యువకులు మద్యం సేవించి నేరాలకు పాల్పడకుండా ముందుగా గమనించి, అట్టివారిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. సంబరాల్లో ముందస్తుగా ప్రభుత్వ నిబంధనల మేరకు రాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలు తెరచివుంచడంతో యువతకు సంబరాలు మరింత ఉత్తేజాన్ని నింపాయి. నూతన ఆంగ్ల సంవత్సర సంబరాలలో భాగంగా రెస్టారెంట్లు, హోటళ్లు, డాబాలు ప్రజలను ఆకట్టుకునేందుకు అనేక వినూత్నమైన ఆఫర్లతో ఆహార పదార్థాలను విక్రయించారు. దీంతో యువత సంబరాలు అంబరాన్నంటాయి. మొదటగా ప్రభుత్వ నిబంధనల మేరకు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించరాదని ఆదేశాలు జారీ చేసింది. అయితే హైకోర్టు ఆ నిబంధనలను కొట్టిపారేయడంతో ప్రజల్లో సంబరాలు మరింత ఉత్తేజాన్ని నింపే విధంగా వున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన డిఎస్‌పి

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, డిసెంబర్ 31: నాయుడుపేట మండలం మేనకూరు పారిశ్రామిక వాడలో హిందూస్థాన్ పరిశ్రమలో జరిగిన గ్యాస్ లీక్ ప్రమాద స్థలంను గూడూరు డిఎస్‌పి వి.ఎస్.రాంబాబు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరు పరిశ్రమ యాజమాన్యంను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులకు యాజమాన్యం కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఇకపై పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్మికుల పట్ల ఎప్పటికప్పుడు భద్రతాపరమైన సలహాలు, సూచనలు యాజమాన్యాలు అందించాలని ఆయన కోరారు. గాయపడిన క్షతగాత్రుల యోగక్షేమాలను యాజమాన్యం నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రతి పరిశ్రమలో ప్రమాదాలు సంభవించిన సమయంలో కార్మికుల రక్షణ నిమిత్తం అంబులెన్స్ తప్పనిసరిగా ఉపయోగించాలని ఆయన అన్నారు.

ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు ఆయా యాజమాన్యాలు సమాచారం అందించాలని ఆయన సూచించారు. అనంతరం మేనకూరు పారిశ్రామికవాడ అంతయూ కలియతిరిగి పరిశ్రమల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సిఐ వి.మల్లికార్జునరావు, ఎస్ఐ ఎం.రవినాయక్, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సిబ్బంది వున్నారు.

సత్రం జన్మభూమి షెడ్యూలు

దొరవారిసత్రం, మనం న్యూస్, డిసెంబర్ 31: మండలంలో జనవరి 2 నుంచి 6 రోజులపాటు జన్మభూమి కార్యక్రమాలు జరుగనున్నాయి. ఫ్లెమింగో ఫెస్టివల్ జరుగనుండడంతో 6 నుంచి 9వ తేదీ వరకు విరామం ప్రకటించారు. ఈ నెల 2 మీజూరు, వేణుంబాకం, నేలపట్టు, మినమలమూడి గ్రామ పంచాయతీలు, 3న కొత్తపల్లి, నెల్లూరు పల్లి. సింగనాల్లూరు, తల్లంపాడు గ్రామాలు, 4న ఆనెపూడి, తనియాలి, పూలతోట, కల్లూరు, 5న నెలబల్లి, మోదుగులపాళెం, ఉచ్చూరు, శ్రీధర్‌మల్లి, 10న పోలిరెడ్డిపాళెం, తొగరాముడి, అక్కరపాక, వెదురుపట్టు గ్రామాలు, 11న బూదూరు, ఏకొల్లు పంచాయతీలు. ఈ గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరుగనున్నాయి. రోజుకు నాలుగు టీముల ద్వారా జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఒక్కొక్క టీమ్‌కు తహసిల్దార్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ వసంతమ్మ, ఎండిఓ చంద్రశేఖర్, పంచాయతీ అధికారి రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాలు జరుగనున్నాయి.

జనవరి 6 నుంచి డిసిసిఎ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

వింజమూరు, మనం న్యూస్, డిసెంబర్ 31: స్థానిక బిసి కాలనీ క్రీడా మైదానంలో జనవరి 6 నుంచి డిసిసిఏ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డిసిసిఏ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో మొదటి బహుమతిగా రూ.12,116లు, రన్నర్స్‌కు రూ.8,116లు నగదు బహుమతి కలదన్నారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ (ఫైనల్‌కు మాత్రమే) ఇస్తామన్నారు. రూ.300 ఎంట్రీ ఫీజు చెల్లించి జనవరి 5 లోగా జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ నెం.8977801143 లకు సంప్రదించాలని తెలిపారు.

భక్తి శ్రద్ధలతో క్రైస్తవుల ప్రార్థనలు

మర్రిపాడు, మనం న్యూస్, డిసెంబర్ 31: మర్రిపాడు మండల పరిధిలోని పొంగూరు గ్రామంలో తెలుగు బాప్టిస్టు చర్చిలో ఆదివారం పాస్టర్ తిమోతి మాట్లాడుతూ ఏసుక్రీస్తు మాదిరిగా మనం పరస్పరం ప్రేమానురాగాలతో జీవించాలని, దేవుని యందు భయభక్తులు కలిగి వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరు నుండి బి. చిన్నయ్య మాట్లాడుతూ ఆదివారం రాత్రి 10 గంటల నుంచి సంఘస్తులందరూ కలసి కేక్ కట్‌చేసుకుని న్యూ ఈయర్ శుభాకాంక్షలు ఘనంగా తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఎస్.శ్యామ్‌సన్, బి.గురవయ్య, ఎస్.బాబు, ఎస్.ఇజ్రాయిల్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీఅచ్చిమాంబ పేరంటాళ్లకు ఘనంగా పూజలు

మర్రిపాడు, మనం న్యూస్, డిసెంబర్ 31: మర్రిపాడు మండల పరిధిలోని తొంగూరు మాలిచేలలో వెలసియున్న శ్రీ అచ్చిమాంబ పేరంటాళ్లు అమ్మవారికి ఆదివారం ఆలయ పూజారి వెంకటేశ్వర్లు అమ్మవారికి పసుపు, కుంకుమలను అర్పించారు. కొన్ని గ్రామాలైన అనంతపురం, తాటిపత్రి, వింజమూరు, దుత్తలూరు, ఆత్మకూరు, పలు గ్రామాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవారికి పొంగళ్లు పొంగించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రసాదాలు అందరికీ పంపిణీ చేశారు. ఆలయ కమిటీ వారు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు మోదేపల్లి అచ్చయ్యనాయుడు, మోదేపల్లి శివరామయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 5న మెగా టాలెంట్ టెస్ట్

వింజమూరు, మనం న్యూస్, డిసెంబర్ 31: శ్రీ వివేకానంద యువజన సంఘం, ఆర్‌కె. ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మండలంలోని చాకలికొండలో జనవరి 5న నియోజకవర్గ స్థాయి మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు సి.మాల్యాద్రి ఆదివారం తెలిపారు. 6 నుంచి 10 తరగతులకు సంబంధించిన సిలబస్, కరెంట్ పై జికెలో 100 ప్రశ్నలకు ఆబ్జెక్టివ్ టైప్‌లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కేవలం ప్రభుత్వ జిల్లా పరిషత్,మోడల్, కెజివివి, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు బృందంగా ఈ పరీక్షలో పాల్గొనవచ్చునన్నారు. ప్రతిభ చాటిన వారికి మొదటి బహుమతిగా రూ.5,116లు, రెండవ బహుమతిగా రూ.3,116లు, మూడవ బహుమతిగా 2,116లు అందజేస్తామన్నారు. కావున ఉపాధ్యాయులు ప్రతి పాఠశాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కావాలన్నారు.

దేవాలయానికి మైక్ సెట్టు విరాళం



పొదలకూరు, మనం న్యూస్, డిసెంబర్ 31ఃస్థానిక శ్రామిక నగర్‌లో వున్న దేవాలయానికి పట్టణ టీడీపీ నాయకులు ఆదివారం మైక్ సెట్టు విరాళంగా అందజేశారు. అనంతరం పట్టణ టీడీపీ అధ్యక్షులు మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో శ్రామిక్ నగర్‌లో పర్యటించిన టీడీపీ నాయకులకు దేవాలయానికి మైక్ సెట్టు అవసరమని కాలనీవాసులు తెలిపారన్నారు. అందుకుగాను రూ.8 వేలతో మైక్‌సెట్టును కొనుగోలుచేసి విరాళంగా ఇచ్చామన్నారు. శ్రామిక్ నగర్ ప్రజలను అన్నివిధాలా ఆదుకుంటామని మల్లికార్జున నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు వెంకటేశ్వరనాయుడు, టీడీపీ నాయకులు సుందరరామిరెడ్డి, శోభన్‌బాబు, నరసప్పనాయుడు, కాలనీవాసులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



పొదలకూరు, మనం న్యూస్, డిసెంబర్ 31ఃపట్టణంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం ఉదయం పట్టణ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జూనియర్ ఎన్టీఆర్ నాయకులు దినకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం దినకర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది జూనియర్ ఎన్టీఆర్ ఫోటో కలిగిన క్యాలెండర్‌ను జిల్లాలో అన్నిచోట్ల పంపిణీ చేస్తామన్నారు. పట్టణానికి చెందిన ఎన్టీఆర్ అభిమానులు వారి సొంత నిధులతో క్యాలెండర్లు ముద్రించి పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జు నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, వేణుగోపాల్‌రెడ్డి, మస్తాన్‌నాయుడు, గిరీష్, అభిమానులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణే లక్ష్యంగా పనిచేస్తాం

నాయుడుపేట, మనం న్యూస్, డిసెంబర్ 31ఃనాయుడుపేట సర్కిల్ పరిధిలో 2018 నూతన సంవత్సరంలో నేరాల నియంత్రణే లక్ష్యంగా పనిచేస్తామని సిఐ మల్లికార్జునరావు అన్నారు. ఆదివారం ఆయన నాయుడుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు మండలాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో గ్రామాల్లో పోలీసులు పర్యటించి నేరాలు జరగకుండా ప్రజలకు అవగాహన క ల్పించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే నేరుగా ఆయా పోలీస్ స్టేషన్‌లకు వచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. పోలీసులకు ప్రజలు సహకరించి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయుడుపేట ఎస్ఐ ఎం.రవినాయక్ వున్నారు.

ట్రాక్టర్ ఢీ: గేదె మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు

కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : మండలంలోని కేకే వడ్డిపల్లె వద్ద పెనగలూరు మండలం నుండి చిట్వేలి మండలానికి ఇసుక తోలుకుని వచ్చి మరళ పెనగలూరుకు వెళ్తుండగా ట్రాక్టర్ వడ్డిపల్లె నుండి మేత కొరకు గేదెను తోలుకుని పోతుండగా ట్రాక్టర్ ఢీకొనడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందిందని రాయని వెంకటమ్మరాయని కొండమ్మ ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయని, చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించడం జరిగిందని, ప్రమాదానికి కారకుడైన ట్రాక్టర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

తహశీల్దార్ కార్యాలయామా.... మజాకా...!

- చక్రం తిప్పిన చిరుద్యోగి డబ్బుకొట్టు... పట్టాపట్టు..
- ట్రాన్స్‌ఫర్ అయిపోయిన తహశీల్దార్ చేతివాటం
- ఆందోళన చెందిన చేనేత కార్మికులు
- రాత్రికి రాత్రే పట్టాలు సిద్ధం చేసిన రెవెన్యూ యంత్రాంగం

కడప, డిసెంబర్ 31 మనం న్యూస్ : ఒంటిమిట్ట తహశీల్దార్ కార్యాలయమా... మజాకా...! అన్న చందంగా ఒంటిమిట్ట తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న వైనం ఇలా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు నివాస స్థలం ఇవ్వమంటే ఒంటిమిట్ట తహశీల్దార్ కార్యాలయంలో ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన తహశీల్దార్ నిర్వాకం ఇలా ఉంది. ప్రభుత్వ విప్, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ఒంటిమిట్ట విలేకరులందరికీ ముకుందాశ్రమం వద్ద ఇంటి స్థలాలు ఇవ్వమని కోరారు.

అయితే అందుకు విరుద్ధంగా బదిలీ అయిన తహశీల్దార్ ఈ రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ చిరు ఉద్యోగి చక్రం తిప్పి ముడుపులు తీసుకుని కొత్తమాధవరం గ్రామ పంచాయితీలోని పంచాయితీ కార్యాలయం నందు 2 సెంట్లు లెక్కన నలుగురికి పట్టాలిచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. ఇది తెలుసుకున్న పాత్రికేయ మిత్రులు, కొత్త మాధవరం చేనేత కార్మికులు, గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ స్థలం ఎన్నో ఏళ్ళ నుంచి మాజీ మంత్రి స్వర్గీయ బండారు రత్నసభాపతి చేనేత కార్మికులపై అభిమానంతో 36 సెంట్ల స్థలాన్ని చేనేత కార్మికుల అభివృద్ధి పనుల కోసం కేటాయించడం జరిగింది. అయితే నేడు రెవెన్యూ అధికారులు ఒక రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే ఒక చిరుద్యోగి గతంలో పాత్రికేయుని పనిచేసి, అతని సహాయంతో చిరుద్యోగం పొందిన రెవెన్యూ చిరుద్యోగి రెవెన్యూ యంత్రాంగాన్ని మోసం చేసి అతను కూడా కొత్త మాధవరంలో పట్టా ఇస్తారనే ఉద్దేశ్యంతో ఈ తతంగం నడిపినట్లు చేనేత కార్మికుల ఆరోపణ. చట్ట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వ్యక్తికి ఎలా పట్టాలిస్తారంటూ మండల తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు చింతగింజల సుబ్రమణ్యం, సీనియర్ తెలుగు దేశం నాయకుడు నామాల వెంకట సుబ్బయ్య ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న చేనేత కార్మికులు చరవాణిలో రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్యకు, శాసన సభ్యుడు మేడా మల్లికార్జున రెడ్డి వారి ఆవేదనను వ్యక్తం చేశారు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే హుటా హుటిన ఒంటిమిట్ట హరిత టెల్‌కు రావడం, అక్కడ చేనేత కార్మికులంతా ఇదేం పద్ధతి, ఎవరో పెద్దాయన ఇచ్చిన స్థలంలో కొందరు విలేకరులు పాత్రికేయ ముసుగులో కబ్జా చేయడం దారుణమని ఎమ్మెల్యేకు చెప్పగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి తన చరవాణితో ఆర్‌డీఓతో ఇది పద్ధతి కాదని, ఆ 36 సెంట్లు చేనేత కార్మికుల పిల్లల అభివృద్ధి కోసం ఆట స్థలాల కోసం స్థలాన్ని మీరు ఎలా పాత్రికేయులకు ఇస్తారు, ఇస్తే అందరికీ ఒకే చోట ఇవ్వాలి, ఇది దుర్మార్గమైన చర్యని తీవ్రంగా ఖండించడం జరిగింది. స్పందించిన ఆర్‌డీఓ తహశీల్దార్ శిరీషకు ఫోన్ చేసి వెంటనే ఆ పట్టాలను రద్దు చేయమని చెప్పడం జరిగింది. అనంతరం చేనేత కార్మికులు పట్టాలను రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున చేనేత కార్మికులతో 4వ తేదీన జరిగే జన్మభూమిని బహిష్కరించడంతోపాటు, కడపచెన్నై జాతీయ రహదారిని స్తంభింపజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నామాల వెంకటయ్య, బొడిచర్ల కృష్ణయ్య, బోగా శంకరయ్య, కేసీ నారాయణ, చేకూరి బాలకృష్ణ, ఆలూరు ప్రసాద్, బోసంగి అయ్యవారయ్య, మాజీ ఎంపీటీసీ బొడిసెల ఈశ్వరయ్య, తెలుగు దేశం నాయకుడు శ్రీహరి, అలాగే ఆలూరి నరసింహులు, పెద్ద ఎత్తున చేనేత కార్మికులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : పట్టణంలోని స్థానిక కుమ్మర వీధిలో నాయినీ లక్ష్మీదేవి (18) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎస్సై డాక్టర్ నాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలు పరిశీలించడం జరిగింది. వివరాల్లోకి వెళ్లితే.... ఓబులవారిపల్లి మండలం, కటికంవారిపల్లెకు చెందిన రామక్క కుమార్తె నాయినీ లక్ష్మీదేవిని చిట్వేలి మండలం, కుమ్మరవీధికి చెందిన నాయినీ సుబ్రమణ్యం కుమారుడు నాయినీ వెంకటేష్‌కు ఇచ్చి 2 సంవత్సరాల క్రితం వివాహం చేయడం జరిగింది. ఇటీవల నాయినీ లక్ష్మీదేవి 4 నెలల క్రితం మగ బిడ్డను ప్రసవించి మూడు నెలల పాటు తల్లి ఇంట్లో ఉండి గత 20 రోజుల క్రితం అత్తవారి ఇంటికి రావడం జరిగింది. అయితే శనివారం రాత్రి వారి మధ్య ఘర్షణ జరిగిందో, ఏమో తెలియదు కానీ మృతురాలి భర్త వెంకటేష్ మాత్రం ఉరి వేసుకుని చనిపోయిందని చెప్పడం జరిగింది. అయితే మృతురాలి తల్లి నా కూతురిని అత్తమామలు సుబ్రమణ్యం, సుబ్బమ్మ, బావ శివ, తోడికోడలు శివ కుమారి, భర్త వెంకటేష్ అయిదుగురూ కలిసి చంపి, ఉరివేసుకుందని నాటకం ఆడుతున్నారని ఆరోపించడం జరిగింది. నేరస్తుడు వెంకటేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సంఘటనా స్థలాన్ని రాజంపేట డిఎస్పీ సందర్శించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

నూతన సంవత్సరం ప్రజలకు మేలు కలిగించాలి



కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : 2018 నూతన సంవత్సరం రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని ప్రజలందరికీ మేలు జరగాలని బిషప్ డాక్టర్ ఫిలిప్ ఆదివారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కువైట్‌లోని ఎన్ఆర్‌టీ కో ఆర్డినేటర్ షేక్ రహమతుల్లా యేసుక్రీస్తు ప్రార్ధనా మందిరంలో బిషప్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్‌ను తినిపించారు. ఈ సందర్భంగా బిషప్ ప్రసంగిస్తూ కువైట్‌లో ఉన్న ప్రతి భారతీయుడు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకూడదని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టరమ్మ, విజయమ్మ, నగర మైనార్టీ ప్రముఖులు బుకారీ సాహెబ్, రాయల్ కరీముల్లా, నాసర్, కరీం బాబ, ఆరీఫ్ పాల్గొన్నారు.

నియంతృత్వ ప్రభుత్వాలకు విద్యార్థులే ప్రతిపక్షం కావాలి

- విద్యా, వైద్యం పూర్తిగా ప్రభుత్వమే అందించాలి
- విద్యార్థి పోరాటాలతోనే ఉక్కు పరిశ్రమ సాధ్యం
- ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.గంగాసురేష్



కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : దేశంలో, రాష్ట్రంలో మోడీ, బాబుల నియంతృత్వ పాలనకు విద్యార్థులే ప్రతిపక్షమై ఎన్నికల హామీలకు కడప ఉక్కు పరిశ్రమ కోసం ఉద్యమించి సాధించుకోవాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.గంగాసురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ ఎఐఎస్ఎఫ్ ఏపీ రాష్ట్ర 47వ మహాసభలు ఈ నెల 28, 29, 30 తేదీలలో జరిగాయని, మొదటి రోజు ప్రదర్శన, బహిరంగ సభ, రెండవ రోజు, మూడవ రోజు ప్రతినిథుల సభ జరిగిందని, ఈ మహాసభలకు 13 జిల్లా ప్రతినిథులు హాజరయ్యారన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలతో పాటు విద్య, వైద్యం, పారిశ్రామిక నిరుద్యోగం, వ్యవసాయ రంగాలపై చర్చించడం జరిగిందన్నారు. దేశంలో బిజేపీ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. సంవత్సరానికి కోటా ఉద్యోగాలు, అవినీతి నిర్మూలన నల్లధనం వెలికితీత లాంటివి నెరవేర్చకపోగా ప్రశ్నించేవారిపై దాడులు చేస్తుందన్నారు. బిజేపీ, ఆర్ఎస్ఎస్ వంటి సంఘ పరివాహక శక్తులు కులాల మధ్య మతాల మధ్య గొడవలు పెట్టడం గోరక్షక దళాల పేరుతో దళితులు, మైనార్టీలు, ఆదివాసీయులపై దాడులు చేయడం, చంపడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రచయితలు, మేథావులు, హేతువాదులు, జర్నలిస్టులపై దాడులు చేసి చంపడం జరుగుతుందన్నారు. మతోన్మాద దాడులను ఎఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పాలకులు ఉక్కు పరిశ్రమ ఎప్పుడు నిర్మిస్తారో, ఎప్పుడు శంకుస్థాపన చేస్తారో స్పష్టంగా చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.అంకుశం, జిల్లా ఉపాధ్యక్షులు ఇ.శరత్, నగర అధ్యక్షులు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు గంగాధర్ పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా

నాయుడుపేట, మనం న్యూస్, డిసెంబర్ 31: నాయుడుపేట మండలం మర్లపల్లి నుంచి రాత్రి వేళల్లో ఇసుక అక్రమంగా తరలించే ట్రాక్టర్‌ను శనివారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మర్లపల్లి గ్రామం నుంచి తరచుగా కొన్ని ట్రాక్టర్లు రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. గ్రామస్తులు ఈ విషయం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు శనివారం రాత్రి కాపుకాసి గ్రామస్తుల సహకారంతో అక్రమంగా తరలించే ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.





ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు – ఎస్ఐ రవినాయక్

ప్రభుత్వం ప్రజల అవసరాల నిమిత్తం నాయుడుపేట మండలం అయ్యప్పరెడ్డిపాళెం వద్ద ఇసుక రీచ్ ఏర్పాటు చేసిందన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు అవసరమైన ఇసుకను ఇక్కడి నుంచే తీసుకెళ్లాలి. మరుగుదొడ్ల నిర్మాణం, ఇళ్ల నిర్మాణం కొరకు పంచాయతీ కార్యదర్శి లేక గృహనిర్మాణశాఖ ఏఇ ఇచ్చిన అనుమతి పత్రంతో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుకను తరలించాలన్నారు. రాత్రి వేళల్లో ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుకను తరలిస్తే, అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

దొరకని దొరవారిసత్రం ఉపాధిహామీ పనుల అవినీతి బాగోతం

దొరవారిసత్రం, మనం న్యూస్, డిసెంబర్ 31: మండలంలోని తెలియని అవినీతి అంటే టక్కుమని గుర్తుకొచ్చేది మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం. పేర్లు చాలా పొడవుగా వున్నా, అవినీతి ఇంకా పొడవుగా వుంది. మండలంలో 22 గ్రామ పంచాయతీలు వున్నాయి. చిన్న చిన్న గ్రామాలలో పనులు 80 వున్నాయి. కూలీలకు జ్ఞాపకార్థం 11,501 వున్నాయి. కూలీల సంఖ్య 15,895 మందిగా పని కల్పించి వున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు 421. గత ఆర్థిక సంవత్సరానికి ఖర్చు చేసిన నిధులు రూ.6,11,80,000లు. ఇది ఇలావుంటే 2011వ సంవత్సరం నుంచి నేటి వరకు చనిపోయినవారి పేరున కూడా జాబ్‌కార్డులు సృష్టించి రూ.30 లక్షల వరకు నిధులు స్వాహా అయ్యాయనడం అతిశయోక్తి కాదు. కల్లూరు, పూలతోట మిట్ట, సూరపు అగ్రహారం, కారికాడు, ఉచ్చూరు, తుంగమడుగు, నెలబల్లి, తనియాలి, శ్రీధరమల్లి గ్రామాలలో ఈ అవినీతి రాకెట్ దారుణంగా జరిగిపోయింది. అధికంగా పోస్టాఫీసుల ద్వారా కూలీలకు డబ్బులు ఇచ్చే సమయంలో ఈ అవినీతి దారుణంగా జరిగిపోయింది.

సామాజిక తనిఖీలవారికి కూడా మామూలు

సాధారణంగా ఒక అవినీతిపై తనిఖీలు నిందితులకు తెలియకుండా అధికారులు వస్తారు. ఇక్కడ విరుద్ధంగా వుంటే గ్రామీణ ఉపాధి పథకంలో పలానావారు తనిఖీల చేస్తారని ఎండిఓ కార్యాలయానికి వర్తమానం వస్తుంది. ఇంకేముంది.. ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామాలకు వచ్చి కూలీలకు శిక్షణ ఇస్తారు. తనిఖీకి వచ్చేవారిని ఇలా మేనేజ్ చేయండని భరోసా ఇస్తారు. ఆపై మిగతా తతంగం తాము చూసుకుంటామని భరోసా ఇస్తారు. దీంతో ఎన్ని తనిఖీలు జరిగినా, ఇంతవరకు ఒకరిపైన కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలలు ఎలా వున్నా ఫీల్డ్ అసిస్టెంట్‌లు మాత్రం బాగా ఆర్థికంగా పెరిగారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.

మండలంలో రాజకీయ వేడి

- పోటీలు పడుతున్న తెలుగు తమ్ముళ్ళు
- చేజారిపోకుండా వైసీపీ తంటాలు

చెన్నూరు డిసెంబర్ 30 మనం న్యూస్ :మండల రాజకీయం వేడిపుట్టిస్తోంది. అందరిలో ఆసక్తిని నింపుతుంది. తెలుగు తమ్ముళ్ళు గ్రూపులుగా విడిపోయారు. ఆధిపత్యం మాది, కాదు మాదీ అంటూ చెప్పుకొస్తున్నారు. దీంతో అందరి దృష్టి మండల రాజకీయంపై పడింది. ఏమి జరుగుతుందో ఏమో అంటూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో నియోజకవర్గంలోనే చెన్నూరు రాజకీయం అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. జిల్లాలో చెన్నూరు మండలం, తెలుగు దేశం పార్టీకి కంచుకోట అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. 2004, 2009 ఎన్నికల సమయంలో కూడా మండలంలో తెలుగు దేశం పార్టీ తన పట్టు నిలుపుకుంది. కాగా ఇప్పుడు తెలుగు దేశం పార్టీలోనే చిన్నపాటి ముసలం పుట్టింది. తెలుగు తమ్ముళ్ళు వర్గాలుగా విడిపోయి గ్రూపులు కడుతున్నారు. ఒకరు మాజీ ఎమ్మెల్సీ వర్గంగా, మరొకరు మాజీ ఎమ్మెల్యే వర్గంగా విడిపోయారు. పార్టీ ఒకటే అయినా తమ మాటకు విలువ ఉన్న చోట, తమను గౌరవించే చోట ఉండాలనుకుంటూ మండల నేతలు వర్గీయలుగా విడిపోయారు. కాగా ఈ వర్గాల్లోకి తమ పార్టీ వర్గీయులు ఎక్కడ పోతారోనని వైసీపీ నేతలు అందరికీ ఫోన్ చేసుకుంటూ వెళ్లవద్దని చెప్పుకుంటున్నారు. దీంతో మండల వ్యాప్తంగా ఏ పంచాయితీలో చూసినా, ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతూ ఉంది. 2014 ఎన్నికల తరువాత మండలంలోని తెలుగు దేశం పార్టీలో క్రమేపీ లుకలుకలు మొదలయ్యాయి. కలిసి కట్టుగా పనిచేసిన తెలుగు తమ్ముళ్ళు బయటికి అనకపోయినా మాటల తూటాలు పేలుస్తున్నారు. తమ గుంపులను, తమ వర్గాన్ని చెదిరిపోవ్వకుండా ఎవరి ప్రయత్నాలు వారు బలంగా చేస్తున్నారు. దీంతో పై స్థాయి నేతలు సైతం ఎవరు నా వారో, ఎవరు పక్కవారో తెలుసుకోలేక తలలు పట్టుకుంటున్నారు. అందరూ ఒకే పార్టీ తెలుగు దేశం వారే. ఈ సమస్య ఎక్కడ మొదలైందంటూ పార్టీలోని సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా నేడు మాజీ ఎమ్మెల్యే కమలాపురం మండల కేంద్రంలో ఇస్తున్న విందుకు మండల వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్ళు భారీ సంఖ్యలో తరలి వెళ్తున్న విషయమై గత 10 రోజులుగా అందరి నోట ఇదే చర్చ జరుగుతుంది. పైగా 2 రోజుల క్రితం ఆ మాజీ ఎమ్మెల్యే 2019లో తెలుగు దేశం పార్టీ టికెట్ ఇస్తే పోటీకి సిద్ధమని, పార్టీకి పూర్వ వైభవం తెస్తానని చెప్పడం కూడా చర్చగా మారింది. కాగా అదే డిన్నర్‌కు 2009 ఆ మాజీ ఎమ్మెల్యే గెలుపుకోసం పనిచేసి ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారు కూడా ఎక్కువ సంఖ్యలోనే వెళ్లనున్న విషయం తెలియడంతో వైసీపీ వర్గీయుల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే నియోజకవర్గ నేతలు తన వర్గీయులు పట్టుజారిపోకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే ఫోన్‌ల ద్వారా బుజ్జగింపులు కూడా చేస్తున్నారు. ఇప్పటి వరకూ మండలంలో వైసీపీ టిడిపి వర్గాలే ఉండగా మూడో వర్గంగా టిడిపిలోనే తయారు కావడం ఆ వర్గానికి ప్రస్తుత వైసీపీ వర్గీయులు కూడా తోడవ్వడంతో మూడో వర్గం కూడా బలాన్ని పెంచుకుని రాబోయే ఎన్నికల్లో పోటీకి ముందుండేలా మారుతుంది. మండలంలో ఇకపై మూడువర్గాలు రాజకీయాన్ని నడిపించే స్థితికి వచ్చాయి.

6న పెన్షనర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

కడప, డిసెంబర్ 31 మనం న్యూస్ : నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 6వ తేదీన శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పెన్షనర్లకు తమ కార్యాయలంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి తెలిపారు. సుశీల నేత్రాలయ మెటర్నిటీ హాస్పిటల్ కర్నూలు వారిచే వారి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొంటారన్నారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు తమ హెల్త్ కార్డు తప్పక తీసుకుని పాత కలెక్టరేట్ ఎదురుగా ఉన్న పెన్షనర్ల కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వివరాలకు 9490032502 అనే నెంబరును సంప్రదించాలన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

చెన్నూరు డిసెంబర్ 30 మనం న్యూస్ : జాతీయ రహదారిపై శేషయ్యగారిపల్లె వద్ద రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై రవి కుమార్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని శేషయ్యగారిపల్లెకు చెందిన తాడిగొట్ల నారాయణ (70) తమలపాకు తోటలోకి కూలీ పనికి వెళ్లేవాడు. ఆదివారం తెల్లవారుజామున పనికి వెళ్లేందుకు రోడ్డుపైకి వచ్చిన ఆయనను మైదుకూరుకు వైపునకు వెళ్లే మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కారు ఢీకొంది. దీంతో నారాయణ ఆ సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. జాతీయ రహదారిలో శేషయ్యగారిపల్లె ప్రాంతంలో వేసిన వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రమాదం జరిగిందని, దీపాలు వెలిగి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కనీస వేతనం పెంపులో నిర్లక్ష్యం తగదు

యర్రగుంట్ల డిసెంబర్ 30 మనం న్యూస్ : కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనం పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభించడం తగదని హెచ్‌యంఎస్ జిల్లా అధ్యక్షులు వి.సుబ్బిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక నేతాజీ పాఠశాల ఆవరణలో ఆదివారం కాంట్రాక్టు కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాల జీవో నెంబరు 11 కాలపరిమితి 5 సంవత్సరాలు గడచి 9 నెలలు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం జీవోను సవరించి కొత్త జీవో విడుదల చేయకపోవడం దారుణమన్నారు. జీవోను సవరించడంలో 9 నెలలు ఆలస్యం అవ్వడం వల్ల ప్రతి కార్మికుడు ఇప్పటికే రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టపోవడం జరిగిందన్నారు. వేతనాలు పెంపుదలలో యాజమాన్యాలకు అనుకూలంగా ప్రభుత్వ వైఖరి ఉందన్నారు. కార్మికుల కనీస వేతనాల పెంపుదల మీద అనేక సార్లు కార్మిక శాఖా మంత్రి పితాని సత్యనారాయణ, కార్మిక కమీషనర్‌ను కూడా కలిసి విన్నవించినప్పటికీ స్పందన లేదన్నారు. యర్రగుంట్ల ఐసీఎల్ యూనియన్ నాయకులు యంవి సుబ్బారెడ్డి, రాంబాబు, కనకరాజు, రంగయ్య మాట్లాడుతూ రెండు దఫాలు కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించినా ఫలితం లేదన్నారు. కార్మిక నాయకుడు గంగిరెడ్డి, శంకర్, నరసింహులు, సుబ్బయ్య, యంవి రమణ, సిద్దేశ్వర్ రెడ్డి, రమసుబ్బారెడ్డి, ప్రతాప్ రెడ్డి, మురళీకృష్ణ, విశ్వనాథ రెడ్డి, కేవీ కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 7న గౌడ సంఘం వివాహ పరిచయ వేదిక

జిల్లా అధ్యక్షులు కె.రామనరసింహులు



కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : జనవరి 7వ తేదీన కడప నగరంలోని మద్రాసు రోడ్డులో వున్న రాజరా జేశ్వరి కళ్యాణ మండపంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఆ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామనరసింహులు గౌడ్ ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7వ తేదీన వివాహ పరిచయ వేదికతో పాటుగా మా సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మచిలీపట్నం ఎంపీ, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు కొనకల్ల నారాయణ, కల్లుగీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ ఛైర్మెన్ తాతా జయప్రకాష్ నారాయణ హాజరవుతున్నారన్నారు. ఆ రోజున జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలోని గౌడ సంఘం ప్రజలందరూ తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా కార్యదర్శి ఆదినారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు రవిశంకర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ జి.శ్రీనివాసులు, యూత్ సెక్రటరీ కె.జగదీష్‌గౌడ్, ఆర్.మునిరత్నం, బీసీ వెంకట సుబ్బయ్య, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వాల్మీకులను వంచిస్తున్న చంద్రబాబు

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం అంత సులభం కాదు

పార్లమెంట్‌లో చర్చ రావాలి, రాజ్యాంగ విస్తరణ జరగాలి ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి





సభలో మాట్లాడుతున్న ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

కళ్యాణదుర్గం, డిసెంబర్ 31, మనం న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓట్లకోసం వాల్మీకులను వంచిస్తున్నాడని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి విమర్శించారు. వాల్మీకులను ఎస్టీజాబితాలో చేర్చేందుకు రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదిస్తే సరిపోదన్నారు. ఆదివారం శెట్టూరు, కళ్యాణదుర్గం మండాలల పరిధిలోని ఐదుకల్లు, కనుకూరు, అనుంపల్లి, ములకలేడు,పెరుగుపాళ్యం, అయ్యగార్లపల్లి, చింతర్లపల్లి,గరుడాపురం,దురకుంట గ్రామాల్లో నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఇందిరమ్మ జయంతి ఉత్సవాలను ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయాగ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళి అర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని దుయ్యబట్టారు. పలు జిల్లాలో అధిక జనభా ఉన్న వాల్మీకులను ఎన్నికల్లో తమవైపు తిప్పుకునేందుకు అసాధ్యమైన తీర్మాణాలను చేపట్టారన్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో తీర్మాణం చేస్తే రాజ్యాంగం ఒప్పుకోదన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి పార్లమెంట్‌లో ఆమోదం అయిన తరువాత రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉందన్నారు. ఈ విషయాలను అమాయక ప్రజలకు వివరించకుండా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చినట్లు ప్రకటించడం ఆయన మోసపూరిత తనానికి నిదర్శనమన్నారు. ఎలాంటి కార్యాచరణ జరకగముందే వాల్మీకులు పండుగ చేసుకోవాలని ప్రకటించడం బాధాకరమన్నారు. రాజకీయ , ఆర్థిక, సామాజికంగా వెనుకబడ్డ వాల్మీకులకు రిజర్వేషన్ పేరుతో మోసం చేయడం మంచిదికాదన్నారు. నాలుగేళ్లు కావస్తున్నా ప్రజలకు మేలుచేసే కార్యక్రమాలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. గ్రామీణప్రాంతాల్లో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఎద్దేవచేశారు. అర్హగల నిరుపేదలకు ఎన్‌టీఆర్ పక్కాగృహాలు, రేషన్‌కార్డులు, పెన్షన్లు, సబ్సిడీ రుణాలు తదితర పథకాలు అందడం లేదని వాటికి సంబంధించిన సమగ్ర నివేదిక తమవద్ద ఉందన్నారు. గత నాలుగు విడుతల్లో చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు దిక్కులేకపోతే సిగ్గులేక 5వ విడుత జన్మభూమిని నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. పాలకుల తీరుపట్ల జన్మభూమిలో ప్రజప్రతినిధులను, అధికారులను నిలదీసేందుకు సామాన్య ప్రజలు సమాయత్తం కావాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలా నరేంద్రబాబు, ఐ.సుధీర్, రాయపాటి ఆశోక్, రామాంజినేయులు, భాస్కర్, బోయనాగరాజు, బాలాశీన, రామభూమపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటింటికి తెలుగుదేశం

ప్రచార పర్వం



జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

అమరాపురం, డిసెంబర్ 31, మనం న్యూస్: మండల పరిధిలోని హేలుకూర్ గ్రామ పంచాయితీలో ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం సర్పంచ్ నాగమ్మ ప్రకాశ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్నలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు... ఉదుగురు, చిటన్నడుకు గ్రామంలో పర్యటించి ప్రతి సమస్యల మీద తెలుసుకొని ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి పెట్టి రాష్ట్ర అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రతి లబ్ధిదారులకు పింఛన్లు, ఎన్టీఆర్ గృహ నిర్మాణం, తదితర కార్యక్రమాలు చేపట్టారు. దేశం రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా..? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నమ్మ నరసింహమూర్తి, కన్వీనర్ శివరుద్రప్ప, ఎంపీటీసీ శివకుమార్, డీలర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అందరూ సఖ సంతోషాలతో ఉండాలి

తాడిపత్రి, డిసెంబరు 31, మనం ప్రతినిధి: నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తాడిపత్రి శాసన సభ్యు లు జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రజల



సహాకారంతో తాడిపత్రి మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. మూడు దశాబ్దాలు గా తమ కుటుంబాన్ని ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. తాడిపత్రి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామన్నారు. 2018లో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మరో సారి ఆంగ్లసంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి



రాయదుర్గం, డిసెంబర్ 31, మనం ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్సీలకు, రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు 2018 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ సహకరించాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా సుఖసంతోషాలతో జీవించాలని మంత్రి కాలవ ఆకాంక్షించారు.